RNI NO. TELTEL/2022/83470 ●manasakshi.in

# మనసాక్షి
మీకోసం

తెలుగు దినపత్రిక ఎడిటర్: మల్లె నాగిరెడ్డి

నల్గొండ హైదరాబాద్ సంపుటి : 03 సంచిక : 281 బుధవారం 25 జూన్ 2025 పేజీలు : 8 వెల రూ. 1.00 epaper.manasakshi.in

## ధనుష్ మీరెంత మంచి వారో



4లో

## దేశంలోనే బ్లాక్ బాక్స్ విశ్లేషణ




- విదేశాలకు పంపినట్లు పుకార్లు మాత్రమే
- కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు స్పష్టీకరణ

వివరాలు 2లో

## కృష్ణా, గోదావరి జలాలపై కుట్రలు

- ఏపి సిఎం తీరు నమ్మదగినదిగా లేదు
- బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి విమర్శలు



వివరాలు 2లో

## పెరగనున్న రైల్వే టికెట్ ధరలు

జూలై 1నుంచే అమల్లోకి కొత్త రేట్లు




2లో

# రైతును రాజు చేయడమే మా లక్ష్యం





- రైతులే మా ప్రథమ ప్రాధాన్యం
- వ్యవసాయాన్ని పండగ చేసి చూపిస్తున్నాం
- 9 రోజుల్లో 9 వేలకోట్ల మొత్తాన్ని రైతుల ఖాతాల్లో జమ
- కెసిఆర్ ఎగ్గొట్టిన 7వేల కోట్లను కూడా జమచేసి చూపాం
- సన్నవడ్లకు 500 బోనస్ ఇస్తామని ఇచ్చిన ఘనత మా ప్రభుత్వానిదే బనకచర్లకు తలూపిందే కెసిఆర్...దీనిపై అసెంబ్లీలో చర్చకు రావాలి
- రైతునేస్తం సభలో సిఎం రేవంత్ రెడ్డి ఉద్వేగపేరిత ప్రసంగం

హైదరాబాద్,జూన్24 మన సాక్షి

రైతు భరోసా కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. వ్యవసాయం అంటే.. రైతును రాజును చేయడం అని తెలుసన్నారు. రైతులకు అండగా నిలిచి, వారికి చేదోడువాదోడుగా కార్యక్రమాలు చేస్తున్నామని అన్నారు. వ్యవసాయాన్ని దండగ అనే స్థాయి నుంచి పండగ చేసేందుకే వైఎస్ఆర్ ఆనాడు ఉచిత విద్యుత్ అందించారని చెప్పారు. రైతుల ఆశీర్వాదం వల్లనే చిన్న వయస్సులో సీఎం అయ్యానని, రైతాంగం అభివృద్ధికి సాయశక్తులా

- మిగతా 2లో పేజిలో

# 9రోజుల్లో 9 వేల కోట్లు రైతు ఖాతాలో జమ

కాంగ్రెస్ అంటేనే వ్యవసాయం

సన్నధాన్యం రైతులకు క్వింటాకు 500 చొప్పున బోనస్

రూ.22వేల కోట్ల వ్యయంతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడి

హైదరాబాద్,జూన్24మన సాక్షి

కాంగ్రెస్ అంటేనే వ్యవసాయం.. వ్యవసాయం అంటేనే కాంగ్రెస్ అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. రైతు భరోసా కింద పెట్టుబడి సాయం తొమ్మిది రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు ఖాతాలో జమ చేసినట్లు తెలిపారు. రైతు భరోసా మూలంగా రాష్ట్రంలో సాగు యోగ్యమైన 1.49 కోట్ల ఎకరాలకు 69.70 లక్షల మంది రైతుల ఖాతాల్లోకి 9 వేల కోట్లు వేశామని చెప్పారు. సన్నధాన్యం సాగు చేస్తున్న రైతులకు క్వింటాకు 500 చొప్పున బోనస్ రూపంలో ఈరోజు వరకు 1,199 కోట్ల ప్రభుత్వం చెల్లించిందని వెల్లడించారు. రైతన్నకు ఊహించని ప్రమాదం జరిగితే ఆ కుటుంబానికి భరోసా ఇచ్చేందుకు రైతు బీమా పథకాన్ని అమలు అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. ఈ పథకం కింద



42.16 లక్షల మంది రైతులకు భీమా అందించామని స్పష్టం చేశారు.రాష్ట్రంలో రూ.22వేల కోట్ల వ్యయంతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు.రూపాయలు రైతులకు ప్రజా ఒక్కో అసెంబ్లీ స్థానంలో 3వేల ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తున్నట్లు చెప్పారు.

మిగతా 2లో

## కెసిఆర్ కనుసన్నల్లోనే ఫోన్ ట్యాపింగ్

- తమ ఫోన్లు ట్యాప్ చేసినట్లు వాంఙ్మూలం
- నత్తనడకన సాగుతోన్న ట్యాపింగ్ కేసు
- బిఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య మ్యాచ్ ఫిక్సింగ్
- బిజెపి ఎంపి ఈటెల రాజేందర్ ఆరోపణ



# పదేళ్లపాటు కాంగ్రెస్‌దే అధికారం



18 నెలల కాంగ్రెస్ పాలన గోల్డెన్ పీరియడ్

పీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో సీఎం రేవంత్

- రాబోయే రోజుల్లో అనేక సవాళ్లు ఎదుర్కోవాల్సి ఉంది
- కులగణనతో మోడీకి సవాల్ విసిరిన ఘనత మనదే
- నామినేటెడ్ పోస్టులు పొందిన వారు బాగా పనిచేయాలి
- జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రులు బాధ్యతగా వ్యవహరించాలి
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో అభ్యర్థిని అధిష్టానం సూచిస్తుంది
- పార్టీ క్రమశిక్షణ తప్పిన వారిపై వేటుకు వెనకాడం



హైదరాబాద్,జూన్24మన సాక్షి

: పదేళ్లపాటు తెలంగాలో కాంగ్రెస్‌దే అధికారమని, మరోమారు అధికారంలోకి తీసుకుని వచ్చేలా పార్టీనేతలు క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న వారు బాధ్యతలు తీసుకోవాలని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. గత 18 నెలల కాంగ్రెస్ పాలన నిజంగానే గోల్డెన్ పీరియడ్ అన్నారు. రాబోయే రోజుల్లో అనేక సవాళ్లు ఎదుర్కోబోతున్నామని సీఎం రేవంత్‌రెడ్డి పార్టీ నేతలకు తెలిపారు. డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్, జమిలి ఎన్నికల

మిగతా 2లో

## మహారాష్ట్ర ఎన్నికల్లో రిగ్గింగ్ ఆరోపణలు

రాహుల్‌ను చర్చలకు రావాలంటూ ఇసి




న్యూఢిల్లీ,జూన్24మన సాక్షి

గత ఏడాది మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందంటూ లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ పదేపదే ఆరోపణలు చేస్తున్న నేపథ్యంలో దీనిపై చర్చించేందుకు రావాల్సిందిగా ఆయనను భారత ఎన్నికల కమిషన్ పిలిచింది. జూన్ 12న ఈ మేరకు రాహుల్‌కు ఈసీ లేఖ రాసిందని, ఆయన నివాసానికి లేఖ అందిందని విశ్వసనీయ వర్గాలు మంగళవారంనాడు తెలిపాయి. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని, ఎన్నికల పక్రియ

## కృష్ణా, గోదావరి జలాలపై కుట్రలు

హైదరాబాద్,జూన్24:గోదావరి,కృష్ణ జలాల వినియోగానికి సంబంధించిన అంశంలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు వ్యవహరిస్తున్న తీరును బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి తీవ్రంగా తప్పుబట్టారు. నీటి వాటా విషయంలో ఏపీ సీఎం చంద్రబాబు తెలంగాణకు నష్టం చేయాలని కుట్ర పూరితంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఈ కీలక అంశంపై రాష్ట్ర ప్రభుత్వానికి చురుగ్గా స్పందించాల్సిన అవసరం ఉన్నా, కేబినెట్ సమావేశంలో దీనిపై ఎలాంటి చర్చ జరగకపోవడం బాధాకరమన్నారు. తెలంగాణ భవన్‌లో జగదీష్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్రం ఎదుర్కొంటున్న కీలక సమస్యలపై తీవ్ర స్థాయిలో ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఇప్పటికే కృష్ణా జలాల విషయంలో ఆంధ్రప్రదేశ్ దోచుకున్న తీరును గుర్తు చేసిన ఆయన, ఇప్పుడు అదే పరిస్థితి గోదావరి జలాలపై పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ విషయంలో రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు ఒక్కటై గోదావరి జలాలను కాపాడాల్సిన అవసరం ఉందని అన్నారు. బీజేపీ నేతలూ నిర్లక్ష్యంగా మాట్లాడకూడదని, కేంద్రంలో మంత్రి స్థాయిలో ఉన్న వారు కూడా వాస్తవ పరిణామాలు తెలుసుకోకుండా వ్యాఖ్యలు చేయడం హాస్యాస్పదమన్నారు. గోదావరి–కావేరీ లింక్ అంశాన్ని గొడవగా మార్చి, తన ప్రయోజనాలకు అనుగుణంగా వాడుకోవాలని చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని విమర్శించిన జగదీష్ రెడ్డి, అపెక్స్ కమిటీ సమావేశం కోసమే ప్రయత్నించాలే తప్ప, చంద్రబాబుతో ప్రత్యక్ష సమావేశం అనే ఆలోచనే తప్పు అని అన్నారు. చంద్రబాబుతో చర్చలకు వెళ్లడం అంటే దాసోహంగా మారిపోయినట్టేనని, తెలంగాణ ప్రభుత్వాన్ని ఈ విషయంలో గట్టిగా స్పందించాలంటూ డిమాండ్ చేశారు.

## దేశంలోనే బ్లాక్ బాక్స్ విశ్లేషణ

పుణె,జూన్24అహ్మదాబాద్ విమానప్రమాదం తరవాత విశ్లేషణ కోసం బ్లాక్ బాక్స్‌ను అమెరికా పంపినట్టు వస్తున్న ఊహాగానాలను కేంద్ర పౌరవిమాన యాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు మంగళవారంనాడు తోసిపుచ్చారు. 'అవన్నీ ఊహాగానాలే. బ్లాక్ బాక్స్ ఇండియాలోనే ఉంది. ప్రస్తుతం దీనిని ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) పరిశీలిస్తోందని రామ్మోహన్ నాయుడు చెప్పారు. ఎప్పటిలోగా బ్లాక్ బాక్స్‌లోని సమాచారాన్ని వెలికితీసే అవకాశం ఉందని అడిగినప్పుడు, ఏఏఐబీ దర్యాప్తు చేపట్టి మొత్తం పక్రియను పరిశీలించనీయండని అన్నారు. విమానం కూలిపోవడానికి ముందు ఏమి జరిగిందో లోతుగా తెలుసుకునేందుకు బ్లాక్ బాక్స్ డీకోడింగ్ జరుగుతోందని ఇంతకుముందు మంత్రి చెప్పారు.అహ్మదాబాద్‌లో ఎయిరిండియా విమానం కుప్పకూలిన దుర్ఘటన యావత్ ప్రపంచాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది

. అహ్మదాబాద్ నుంచి లండన్ బయల్దేరిన ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కుప్ప కూలడం వెనుక గల కారణాలను అన్వేషించేందుకు ఉన్నత స్థాయి దర్యాప్తును అధికారులు కొనసాగిస్తు న్నారు. ప్రమాదానికి కొద్ది క్షణాల ముందు ఈ విమానంలో అసలేం జరిగిందో తెలుసుకోనేందుకు అందరి దృష్టి ఇప్పుడు 'బ్లాక్ బాక్స్' విశ్లేషణపై పడింది. ఈ నేపథ్యంలో బ్లాక్‌బాక్స్‌ను విచారణ కోసం విదేశాలకు పంపించారంటూ జరుగుతోన్న ప్రచారాన్ని కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తోసిపుచ్చారు.

## మహారాష్ట్ర ఎన్నికల్లో రిగ్గింగ్ ఆరోపణలు

సమగ్రతపై అనుమానాలు ఉన్నాయని రాహుల్ ఇటీవల ఆరోపించారు. ఎన్నికల వీడియో ఫుటేజ్, ఫోటోలను ఎన్నికల ఫలితం వెలువడిన 45 రోజుల తర్వాత ధ్వంసం చేయాలని రాష్ట్రాల ఎన్నికల అధికారులను ఈసీఐ ఆదేశించడం తమ అనుమానాలను మరింత బలపరుస్తోందని అన్నారు. అయితే ఈ ఆరోపణలను ఎన్నికల కమిషన్ తోసిపుచ్చిందిఎన్నికల చట్టాల ప్రకారం ఎన్నికల సరళి రికార్డింగ్ తప్పనిసరి కాదని, పారదర్శకత కోసం ఓటింగ్ పక్రియను రికార్డు చేయిస్తున్నామని ఈసీ తెలిపింది. ఆ వీడియోలను, ఫోటోలను సోషల్ మీడియాలో కొందరు దుర్వినియోగం చేస్తుండటాన్ని గుర్తించామని, ఆ కారణంగానే 45 రోజుల్లోగా ఎలాంటి ఫిర్యాదు రాకపోతే ఫుటేజ్‌లు తొలగించాలని నిర్ణయించామని పేర్కొంది. కాగా, మహారాష్ట్ర ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని, ఓట్ల దొంగతనం జరిగిందని రాహుల్ ఇటీవల ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికలు, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల మధ్య కేవలం ఐదు నెలల్లో ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ నియోజకవర్గంలో 8 శాతం ఓటర్లు పెరిగారని, కొన్ని బూత్‌లలో 20 నుంచి 50 శాతం ఓటర్లు పెరిగారని 'ఎక్స్' వేదికగా ఆరోపించారు. వెర్గి÷డ్ అడ్రస్ లేని ఓటర్లు వేలల్లో ఉన్నట్టు మీడియాలో కథనాలు వచ్చాయన్నారు. ఇది ఓట్ల దొంగతనం కాదా? అని ప్రశ్నించారు. ఆ కారణంగానే తాము మెషీన్ రీడబుల్ డిజిటల్ ఓటర్ల జాబితాను, సీసీటీవీ ఫుటేజ్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నట్టు చెప్పారు.

## అంజనాదేవి ఆరోగ్యంపై రూమర్లు

### అమ్మ ఆరోగ్యంగా ఉందన్న నాగబాబు

హైదరాబాద్,జూన్24 :మెగాస్టార్ చిరంజీవి తల్లి అంజనాదేవికి తీవ్ర అనారోగ్యం అని.. హాస్పిటల్ లో జాయిన్ చేశారంటూ ఉదయం నుంచి వార్తలు వస్తున్నాయి. అటు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కేబినెట్ మధ్యలో నుంచే హైదరాబాద్ వచ్చేస్తున్నాడని.. చిరంజీవి, రామ్ చరణ్ షూటింగ్ క్యాన్సిల్ చేసుకున్ని వస్తున్నారంటూ పుకార్లు వచ్చాయి. తాజాగా వీటిపై నాగబాబు స్పందించారు. 'మా తల్లి ఆరోగ్యం చాలా బాగుంది. సోషల్ మీడియాలో వస్తున్న వార్తలన్నీ ఫేక్' అంటూ ఖండించారు. ఉదయం నుంచి ఈ రకమైన వార్తలు రావడంతో మెగా ఫ్యాన్స్ ఆందోళన వ్యక్తం చేశారు.

కానీ అవేమీ నిజం కాదని తేలిపోయింది. గతంలోనూ ఇలాంటి వార్తలు చాలానే వచ్చాయి. రెండు, మూడు సార్లు చిరంజీవి స్వయంగా స్పందిస్తూ రూమర్లను ఖండించారు. తన తల్లి ఆరోగ్యంపై ఇలాంటివి రాయొద్దంటూ వేడుకున్నారు. కొద్ది నిముషాల క్రితమే ఉపాసన కూడా అంజనాదేవితో చేసిన ఓ వంటల వీడియోను షేర్ చేసింది. దాన్ని బట్టి ఆమెకు ఎలాంటి అనారోగ్యం లేదని తెలుస్తోంది.

# రైతును రాజు చేయడమే మా లక్ష్యం



(మొదటి పేజి (తరువాయి)

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రైతు భరోసా నిధుల పంపిణీ కార్యక్రమం మంగళవారంతో పూర్తయింది. 9 రోజుల్లో 9 వేలకోట్ల మొత్తాన్ని రైతుల ఖాతాల్లో జమ చేశారు. రైతుభరోసా కార్యక్రమం విజయవంతంగా పూర్తయిన సందర్భంగా సచివాలయం ఎదురుగా రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద 'రైతు నేస్తం'కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడారు. కేసీఆర్ ఎగ్గొట్టిన రూ. 7 వేల కోట్ల రైతు భరోసా తమ ప్రభుత్వం ఇచ్చిందని అన్నారు. 70 లక్షల మంది రైతుల కళ్ళల్లో సంతోషం చూస్తున్నామని.. రైతుభరోసా కోసం 9 రోజుల్లో రూ. 9 వేల కోట్లు నిధులు రిలీజ్ చేయడం రికార్డ్ అని అన్నారు. 70 లక్షల మంది రైతులకు రైతు భరోసా ఇచ్చామని.. కోటి 49 లక్షల ఎకరాలకు రైతు భరోసా ఇచ్చామని అన్నారు. తెలంగాణ చరిత్ర అంతా రైతులదే అని... భూమి చుట్టూనే మన పోరాటాలు, జీవితాలు ముడిపడ్డాయని అన్నారు. రైతులను ఆదుకున్న చరిత్ర కాంగ్రెస్‌దే అని అన్నారు. మా ప్రజాప్రభుత్వంలో మొదటి ప్రాధాన్యం రైతులే. రైతుల తర్వాత మహిళలు, యువత మా ప్రాధాన్యం. రైతులకు రుణమాఫీ చేస్తామని ఎన్నికల్లో మాట ఇచ్చాం.. నిలబెట్టుకున్నాం అని సిఎం అన్నారు.. 25 లక్షల మందికిపైగా రైతులకు రుణమాఫీ చేశాం. గత ముఖ్యమంత్రి వరి వేసుకుంటే ఉరి వేసుకోవడమే అని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సన్నవడ్లు పండిస్తే బోనస్ ఇస్తామని చెప్పాం. అంతేకాకుండా 48 గంట్లలో డబ్బు జమ చేశాం. దేశంలోనే అత్యధికంగా వరి పండించే రాష్ట్రమని గర్వంగా చెప్పుకొంటున్నాం. గత ముఖ్యమంత్రి కేసీఆర్ రూ.8 లక్షల కోట్లకుపైగా అప్పులు మా నెత్తిన పెట్టి వెళ్లారు. రూ.లక్ష కోట్లతో కాళేశ్వరం కట్టడం.. కూలడం కూడా జరిగిపోయింది. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుకు ఫామ్‌హౌస్‌లు ఎలా వచ్చాయి? రాష్ట్రం దివాలా తీస్తే వాళ్లంతా ఎలా సంపన్నులయ్యారు? కేసీఆర్ వేలాది ప్రభుత్వ పాఠశాలలు మూత వేయించారు. కానీ, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత 60 వేల ఉద్యోగాలు ఇచ్చాం. గ్రామాల్లో అమ్మ ఆదర్శ పాఠశాలలు తీసుకువచ్చామని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ ధ్యేయం. మహిళలు సౌర విద్యుత్ ఉత్పత్తి చేసేలా చర్యలు చేపట్టాం. వెయ్యి మెగావాట్ల సౌర విద్యుత్‌పై విద్యుత్‌శాఖతో ఒప్పందం కుదుర్చుకున్నాం. మహిళలకు రూ.21వేల కోట్ల వడ్డీలేని రుణాలు ఇచ్చి ఆదుకున్నాం. మహిళా స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల విక్రయానికి చర్యలు చేపట్టాం. శిల్పారామంలో 150 షాపుల ఏర్పాటుకు స్థలం కేటాయించాం. వెయ్యి బస్సులు కొని ఆర్టీసీకి మహిళలు అ÷–దదెకు ఇచ్చేలా చర్యలు చేపట్టాం. 8 వేల ఐకేపీ కేంద్రాలను మహిళల చేతుల్లో పెట్టాం. పాఠశాలల్లో ఆహార పదార్థాల సరఫరా బాధ్యతను స్వయం సహాయక సంఘాలకు అప్పగించాం. పదేళ్ల భారాస పాలన, 18 నెలల కాంగ్రెస్ పాలనపై చర్చ పెట్టాలి.' అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.గోదావరి జలాలపై అసెంబ్లీలో చర్చకు కేసీఆర్ సిద్ధమా?అని సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. ' అసెంబ్లీలో చర్చ కోసం స్పీకర్‌కు లేఖ రాయాలి. కేసీఆర్ చెప్పిన తేదీన అసెంబ్లీలో చర్చ చేపట్టే బాధ్యతను మంత్రి శ్రీధర్‌బాబు తీసుకుంటారు. రెండో రోజు కృష్ణా జలాలపై చర్చిద్దాం. గతంలో సంతకాలు చేసిన కాగితాలు అసెంబ్లీ ముందు ఉంచుతా' అని సీఎం అన్నారు.

## పదేళ్లపాటు కాంగ్రెస్‌దే అధికారం

వంటి అనేక అంశాలు రాబోతున్నట్లు చెప్పారు. గాంధీభవన్‌లో జరిగిన పీఏసీ సమావేశంలో పలు కీలకమైన అంశాలపై చర్చించారు. పీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో సీఎం మాట్లాడారు. త్వరలో మార్కెట్, టెంపుల్ కమిటీల్లో నామినేషన్ పోస్టులు భర్తీ చేయాలన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం పార్టీని సిద్ధం చేయాలని చెప్పారు.'మరోసారి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేలా పని చేయాలి. బూత్, గ్రామ, మండల స్థాయిలో పార్టీ కమిటీలు ఏర్పాటు చేయాలి. పార్టీ కమిటీ నాయకులు క్షేత్రస్థాయిలో పని చేయాల్సిందే. పని చేస్తేనే పదవులు వస్తాయి. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పని చేసిన వారికి పదవులు ఇచ్చాం. లక్ష్యాలు నిర్దేశించుకొని పార్టీ నాయకులు పని చేయాలని సూచించారు. నేను గ్రామాల్లోకి వెళ్లడానికి సిద్ధంగా ఉన్నాను. పార్టీ, ప్రభుత్వం సమన్వయంతో ముందుకెళ్తాయని రేవంత్‌రెడ్డి తెలిపారు. తెలంగాణలో కులగణన చేసి మోదీ ప్రభుత్వానికి సవాల్ విసిరాం. కేంద్రం కూడా జనగణనతోపాటు కులగణన చేసే పరిస్థితికి తీసుకువచ్చాం. ఎస్సీ వర్గీకరణలో దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలుస్తోంది. తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ తీసుకువస్తున్నాం. పార్టీ నిర్మాణంలో కార్యకర్తలు క్రియాశీల పాత్ర పోషించాలి. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు క్రియాశీలంగా ఉండాలి. పార్టీ పదవిని కార్యకర్తలు చిన్నచూపు చూడవద్దు. పదవుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కార్యకర్తలకే తీరని నష్టం అని సీఎం అన్నారు. రానున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై ప్రధానంగా చర్చ జరిగింది. ఈ ఉప ఎన్నికలో గెలవాల్సిందే అని ఏఐసీసీ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్ ఎన్నిక కోసం గ్రేటర్ పరిధిలోని నాయకులందరినీ సమన్వయం చేయాల్సిందిగా మంత్రి పొన్నం ప్రభాకర్‌కు బాధ్యతలు అప్పజెప్పారు. ఇక.. అభ్యర్థి ఎంపికకు సంబంధించి గత కొన్ని రోజులుగా చర్చ నడుస్తోంది. తామే అభ్యర్థులమంటూ కొంతమంది తేల్చిచెబుతున్న నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి దీనిపై స్పష్టత ఇచ్చారు. ఇంకా అభ్యర్థిని ఖరారు చేయలేదని చెప్పారు. అభ్యర్థి ఎంపికపై ఎవరూ మాట్లాడకూడదని సీఎం ఆదేశించారు. ఏ ఎన్నిక జరిగినా ఒకే పక్రియ ప్రకారం అభ్యర్థి ఎంపిక ఉంటుందని, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సంబంధించి కూడా అదే పక్రియ ఉంటుందని స్పష్టం చేశారు. పదవులు వచ్చిన వాళ్ళు రాష్ట్రమంతా తిరిగి పార్టీని బలోపేతం చేయాలని నాయకులకు పిలుపునిచ్చారు. ఇక.. పీఏసీ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికలపై హాట్ హాట్ చర్చ జరిగింది. వీలైనంత త్వరగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని మంత్రులు కోరారు. స్థానిక ప్రజాప్రతినిధులు లేకపోవడంతో తమపై ఒత్తిడి పెరుగుతోందని స్పష్టం చేశారు. ప్రతి చిన్న పనికి మంత్రుల వద్దకు రావడంతో పని భారం పెరుగుతోందని వారు చెప్పుకొచ్చారు. మరోవైపు నిన్న గాంధీ భవన్‌లో గొర్రెలతో నిరసన చేయడంపై సీఎం చాలా సీరియస్ అయ్యారు. గాంధీ భవన్‌లో ఇలాంటివి ఎంటర్ టైన్ చేయొద్దని ఆదేశించారు. నిరసనకు ఓ పరిమితి ఉంటుందన్నారు.

## పెరగనున్న రైల్వే టిక్కెట్ ధరలు

న్యూఢిల్లీ,జూన్24:రైల్వే ప్రయాణికులకు ఇది షాకింగ్ న్యూస్. జూలై 1వ తేదీ నుంచి రైల్వే టికెట్ ధరలు పెరగనున్నాయి. నాన్ ఎసి మెయిల్/ఎక్స్‌ప్రెస్ ట్రైన్ టికెట్ ధరపై కిలోమీటర్‌కు పైసా, ఎసి తరగతి టికెట్ ధర కిలోమీటర్‌కు రెండు పైసలు పెరుగనుంది. ఈ విషయాన్ని కొన్ని మీడియా సంస్థలు వెల్లడించాయి. దీనిపై అధికారిక ప్రకటన ఇంకా రావాల్సి ఉంది. చాలా రోజుల తర్వాత రైల్వే టికెట్ ధరలు సవరిస్తున్నారు. తత్కాల్ టికెట్ బుక్ చేసుకోవాలంటే.. ఆధార్ అథంటికేషన్ తప్పనిసరని రైల్వే శాఖ ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ మార్పు జూలై 1 నుంచి అమలులోకి రానుంది. దీంతో పాటే సమరించిన టికెట్ ధరలు కూడా అమలులోకి వస్తాయని తెలుస్తోంది. సబర్బన్ టికెట్ ధరలు, 500 కిలోమీటర్ల వరకూ సెకండ్ క్లాస్ ప్రయాణానికి ఈ పెంపు వర్తించదు.. 500 కిలోమీటర్లు దాటితే పైసా చొప్పున చెల్లించాలి.

## కెసిఆర్ కనుసన్నల్లోనే ఫోన్ ట్యాపింగ్

హైదరాబాద్,జూన్24 దమ్ము, ధైర్యం లేక తమ ఫోన్లను ట్యాపింగ్ చేశారని ఎంపి ఈటల రాజేందర్ మండిపడ్డారు. బిఆర్ఎస్ హయాంలో తమ ఫోన్లు ట్యాప్ చేశారని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ వల్ల రాష్ట్రంలో భాజపా చాలా చోట్ల ఓడిపోయిందని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..ఫోన్ ట్యాపింగ్ కేసులో దర్యాప్తు నత్తనడక సాగుతోందని, బిజెపి, కాంగ్రెస్ మధ్య లోపాయికారి ఒప్పందం ఉందని విమర్శించారు. అందుకే ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో వేగం లేదని అన్నారు. ప్రభాకర్ రావు నిబంధనలు అతిక్రమించి మాజీ సిఎం కెసిఆర్ కోసం పని చేశారని ఈటల రాజేందర్ ఆరోపించారు. ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు ఎవరి ఆదేశాలతో ఫోన్లు ట్యాపింగ్ చేశారని మల్కాజిగిరి భాజపా ఎంపీ ఈటల రాజేందర్ ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ ముందు వాంగ్మూలం ఇచ్చిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. 'మా పార్టీ నాయకుల మధ్య జరిగిన సంభాషణను కూడా కాల్ డేటాలో చూపించారు. హుజూరాబాద్‌లో, 2023లో గజ్వేల్‌లో పోటీ చేసినప్పుడు దుర్మార్గమైన పద్ధతిలో నా ఫోన్ ట్యాప్ చేశారు. మునుగోడు ఉప ఎన్నిక వచ్చినప్పుడు మేం.. ఎవరితో మాట్లాడుతున్నాం, ఏం చేస్తున్నామనేది ట్యాపింగ్ ద్వారా తెలుసుకున్నారు. ధైర్యంగా ఎదుర్కోలేని వారే ఇలాంటి అక్రమాలకు పాల్పడతారని మండిపడ్డారు. ప్రభాకర్‌రావు ఐపీఎస్ అధికారి కాదు. అయినా, ఎస్ఐబీ చీఫ్‌గా నియమించారు. విశ్రాంత అధికారిని అక్రమంగా నియమించారు. మార్గదర్శకాలను తుంగలో తొక్కారు. ఫోన్లు ట్యాప్ చేయడం ప్రజాస్వామ్య విరుద్ధం. జడ్జిలు, మంత్రులు, పార్టీ ముఖ్యనేతల ఫోన్లు ట్యాప్ చేశారు. గతంలో ఇంటెలిజెన్స్ మొత్తం కేసీఆర్ వద్దే ఉండేది.పోన్ ట్యాపింగ్‌పై విచారణ కమిషన్ వేసి ఏడాదిన్నర కావొస్తుంది.

## రైతు ఖాతాలో జమ

గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడాతూ.. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. 'రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద రూ. 10లక్షల వరకు వైద్య సదుపాయం అందిస్తున్నాం. దీంతో 94లక్షల కుటుంబాలు లబ్ది పొందుతున్నాయి. రూ.6వేల కోట్ల విలువైన 189 కోట్లు ఉచిత బస్సు టికెట్లు ఇచ్చాం. మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు అందజేస్తున్నాం. 93.7లక్షల కుటుంబాలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నాం. సంక్షేమ కార్యక్రమాలకు రూ. 95,351 కోట్లు ఖర్చు చేస్తున్నాం అని చెప్పారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నిరుద్యోగులకు గుడ్‌న్యూస్ చెప్పారు. ఇప్పటికే 56 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని.. మరో 30 వేల ఉద్యోగాలు త్వరలో భర్తీ చేయనున్నామని స్పష్టం చేశారు. 'నిరుపేద విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యను అందించేందుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ను ప్రారంభిస్తున్నామని అన్నారు. ప్రతి పాఠశాల 25 ఎకరాల్లో.. 200 కోట్ల పెట్టుబడితో నిర్మిస్తున్నాం. మొదటి సంవత్సరం 58 పాఠశాలలు నిర్మించేందుకు 11,600 కోట్లు కేటాయించాంరాష్ట్రంలోని 3.10 కోట్ల మంది పేదలకు ఉగాది నుంచి సన్న బియ్యం ఉచితంగా పంపిణీ చేస్తున్నాం. సన్న బియ్యం కోసం ప్రతి సంవత్సరం 13,525 కోట్లు ఖర్చు చేస్తుంది. . ప్రాధాన్యత క్రమంలో ప్రాజెక్టులు పూర్తి చేస్తాం. ఇందుకుగాను తాజా బ్జడెట్లో 23,373 కోట్లు కేటాయించాం.' అని భట్టి వ్యాఖ్యానించారు.

# ఇరాన్ పై అమెరికా దాడిని ఖండించాలి

## – వామపక్షాలు ట్రంప్ దిష్టిబొమ్మ దగ్ధం




మిర్యాలగూడ,జూన్ 24, మన సాక్షి:
ఇరాన్ పై అమెరికా దాడిని ప్రజాస్వామ్య వాదులు ఖండించాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ కోరారు.వామపక్షల ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని యాద్గార్పల్లి వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇరాన్ లో అణుబాంబులు ఉన్నాయనే సాకుతో అమెరికా ఇరాన్ నిక్షేపాలపై, సంపదపై దాడులు చేస్తున్నదని ఆరోపించారు.అమెరికా ఇంటలిజెన్స్,నిఘా వర్గాలు స్పష్టంగా అణు బాంబులు లేవని చెప్పినప్పటికీ ట్రంప్ కావాలని, తమ ఆధిపత్యం కోసం ఇరాన్ పై యుద్ధం చేస్తున్నదని విమర్శించారు.ట్రంప్ కు ఐక్యరాజ్యసమితి శాంతి నోబెల్ బహుమతి ఇచ్చిందని, కానీ అతనికి యుద్ధ పిశాచి బహుమతి ఇవ్వాలని ధ్వజమెత్తారు. ప్రపంచంలో ప్రస్తుత జరుగుతున్న పరిణామాలు చూస్తే మూడవ ప్రపంచ యుద్ధం వచ్చేలా ఉన్నదని చెప్పారు. యుద్ధాల వలన ప్రాణ, ఆస్తి, సంపద నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.యుద్ధం వలన నిత్యవసర వస్తువులు, చమురు ధరలు పెరుగుతాయని వీటి ప్రభావం సామాన్యులపై పడుతుందని చెప్పారు. ఐక్యరాజ్యసమితి జోక్యం చేసుకొని యుద్ధాలను ఆపాలని, శాంతిని నెలకొల్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంసీపీఐయు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వస్కుల మట్టయ్య, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు,సీపీఐ జిల్లా సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, సిపిఎం నాయకులు డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, బావాండ్ల పాండు, రవి నాయక్, పాదూరి శశిధర్ రెడ్డి, వినోద్ నాయక్, సీతారాములు, వరలక్ష్మి, పరుశు రాములు, రొండి శ్రీనివాస్, సీనియర్ నాయకులు గాదె పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలి



**మిర్యాలగూడ,జూన్ 24, మన సాక్షి:**
ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ కోసం ఢిల్లీ తరహాలో ఆర్డినెన్స్ తీసుకురావాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ ని కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ నో ప్రాపర్టీ నో లాస్ కింద ఎలాంటి లాభాపేక్ష లేకుండా పనిచేయాల్సినటువంటి విద్యా సంస్థలు ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తూ విద్యార్థులు తల్లిదండ్రులను రక్తాన్ని జలగల్లా పీలుస్తున్నాయన్నారు. తల్లిదండ్రుల బలహీనతను ఆసరాగా చేసుకొని ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తూ పాఠశాలలో అడుగుపెట్టింది మొదలు పెన్ను,పెన్సిల్ నుండి పుస్తకాలు,యూనిఫామ్లు,షూస్,టై,బెల్ట్ యదేచ్ఛగా అమ్ముతు పాఠశాలలను బిజినెస్ సెంటర్లుగా మార్చారని అన్నారు.అధిక ఫీజులు విద్యార్థుల తల్లిదండ్రులకు భారంగా మారాయని అన్నారు.రాష్ట్రంలో విద్య హక్కు చట్టం ఊసే లేదని దీనిపై తక్షణమే స్పందించాల్సిన అవసరం ఉందన్నారు.

# ఓపెన్ టెన్త్ అడ్మిషన్లు ప్రారంభం

**కేతేపల్లి,జూన్ 20,మన సాక్షి:**
తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో ఓపెన్ టెన్త్ అడ్మిషన్ పొందేందుకు జులై 15వ తేదీ వరకు అవకాశం కలదని,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేతేపల్లి ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్, ప్రధానోపాధ్యాయులు యానాల నర్సిరెడ్డి తెలిపారు.చదువు మధ్యలో ఆపేసిన వారు, ఆర్థిక ఇబ్బందులతో రెగ్యులర్ చదువు కొనసాగించలేని వారు ఓపెన్ టెన్త్ పూర్తిచేసుకునే అవకాశం ఉన్నదని ఆయన తెలిపారు. ఓపెన్ టెన్త్ అడ్మిషన్స్ పొందాలనుకునేవారు 9291619027 %a% 9247247173 ఫోన్ నెంబర్ల లో స%శీ%ప్రదించ వలెనని,అడ్మిషన్స్ కావాలనుకునేవారు టీ సీ, కులం సర్టిఫికెట్, ఆధార్ కార్డు జిరాక్స్, ఫోటోలతో, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేతేపల్లి యందు దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు.

# దాతల సహకారం అభినందనీయం



మిర్యాలగూడ,జూన్ 24, మన సాక్షి:మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జప్తివీరప్పగూడెం నందు పాఠశాల విద్యార్థులకు కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి శ్రీచరణ్ సహకారంతో ప్లేటు, వాటర్ బాటిల్, నోట్ పుస్తకాలు, పాఠశాలకు జాతీయ నాయకుల చిత్రపటాలను బహుకరించారు.ఈ సందర్భంగా హెచ్ఎం గుడిపాటి కోటయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థుల బాగు కోసం కస్తూరి ఫౌండేషన్ గత పది సంవత్సరాలుగా కృషి చేస్తుంది అని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం విద్యార్థుల అవసరాలను దృష్టి యందుంచుకొని వారికి సహకరించడం అభినందనీయమని దాతల సహకారంతో విద్యార్థులు మంచి భవిష్యత్తును రూపొందించుకోవాలని, విద్యార్థులు దాతల సహకారంతో బాగా చదువుకుని అభివృద్ధిలోకి వచ్చి మీరు చదివిన పాఠశాలకు ఎంతో కొంత సహకారం అందించాలని, అప్పుడే దాతల సేవలకు ప్రతిఫలం లభించినట్లు అవుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వై.దామోదర్ రెడ్డి, పి.జగదీశ్వర్ రెడ్డి, వి.మాధవి, టి.శ్రీనివాసరెడ్డి, డి.జలరాం,యన్. చంద్రకళ,సీతారాములు, రవికుమార్, రేణుక తదితరులు పాల్గొన్నారు

# స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలి

## - సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్

## - ముగిసిన సిపిఎం రాజకీయ శిక్షణ తరగతులు




**మిర్యాలగూడ,జూన్ 24,**
**మన సాక్షి:**రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తల సిద్ధం కావాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ కోరారు. మిర్యాలగూడ మండలం యాదగిరి పల్లి గ్రామంలోని ఎస్.ఎన్.డి ఫంక్షన్ హాల్ లో జరుగుతున్న సిపిఎం నియోజవర్గ స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు ముగిశాయి. రెండో రోజు మంగళవారం పార్టీ నిర్మాణం పై సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డితో కలిసి ఆయన బోధించారు. మధ్యాహ్నం జాతీయ మహాసభల ముసాయిదా తీర్మానంపై రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్ బోధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సమస్యలు ఎన్నికలు నిర్వహించడంలో విఫలమైందని చెప్పారు. ఎన్నికల నిర్వహించాలని హైకోర్టు సూచించిన కాలయాపన చేస్తుందని ఆరోపించారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయని ఎర్రజెండా కార్యకర్తలు ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయిలో సంస్థగతంగా పార్టీని బలోపేతం చేయాలని కోరారు. స్థానికంగా ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం పోరాటాలు చేయాలన్నారు. సమస్యలతో పాటు వర్గ పోరాటాలు చేయాలని చెప్పారు. ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించి చైతన్యపరచాలన్నారు. గ్రామ స్థాయిలో పార్టీ శాఖలను బలోపేతం చేయాలని కోరారు. కార్యకర్తలకు రాజకీయ చైతన్యం తీసుకువచ్చేందుకు ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ గా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు వ్యవహరించగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా నాయకులు రవినాయక్, డా.మల్లు గౌతమ్ రెడ్డి, బావాండ్ల పాండు, శశిధర్ రెడ్డి, వినోద్ నాయక్, సీతారాములు వరలక్ష్మి, పరుశురాములు, రొండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బంగారు మైసమ్మ బహిరంగ వేలం

## – ఆదాయం 48 లక్షల 66 వేల రూపాయలు



**దామరచర్ల,జూన్ 24,మన సాక్షి:**
బంగారు మైసమ్మ అమ్మవారి దేవస్థానం కల్లేపల్లి నందు ఒక సంవత్సర కాల పరిమితికి అనగా జనవరి 01,2025 నుండి జూన్ 30, 2026 వరకు వివిధ హక్కులకు మిర్యాలగూడ డివిజన్ పరిశీలకుడు పి ఏడుకొండలు సమక్షంలో బహిరంగ వేళములు నిర్వహించగా మొత్తము నలభై లక్షల అరవై ఆరు వేల రూపాయలు వచ్చినట్లు ఆలయ ఈవో గుజ్జుల కొండారెడ్డి తెలిపారు కొబ్బరికాయలు అమ్ముకొను హక్కునకు కల్లేపల్లికి చెందిన మాలోతు వినోద్ కుమార్ పదిహేను లక్షల ముప్పై వేలకు దున్నపోతులు సేకరించుకొని హక్కునకు దీరావత్ వాగ్య పంతొమ్మిది లక్షల ముప్పై వేలకు లడ్డు ప్రసాదము అమ్ముకొని హక్కు నాకు కల్లేపల్లికి చెందిన దీరావత్ నెహ్రూ నాయక్ రూపాయలు ఐదు లక్షల డెబ్బయి ఐదు వేలకు తలనీలాలు సేకరించుకుని హక్కునకు త్రిపురారంనకు చెందిన ఏ చంద్రశేఖర్ రెండు లక్షల ఇరవై వేల రూపాయలు కొబ్బరి చిప్పలు సేకరించుకొని హక్కునకు మాలోతు జనార్ధన్ రెండు లక్షల పదివేల రూపాయలు పూలదండలు అమ్ముకొని హక్కునకు కల్లేపల్లికి చెందిన మాలోతు నెహ్రూ నాయక్ రెండు లక్షల పదివేల రూపాయలు పాడినట్లు ఆయన తెలిపారు గత సంవత్సరం కంటే రూపాయలు యాభై ఆరు వేలు తగ్గినట్లు తెలిపారు.గత సంవత్సరం జాతర ఉన్నందున ఈ సంవత్సరం జాతర లేనందున ఆదాయం తగ్గినట్లు ఆయన తెలిపారు ఇటీ వేలంలో దేవాలయ కమిటీ చైర్మన్ దీరావత్ దశ్రు నాయక్ మాలు నాయక్ కల్లేపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మాలోతు జనార్ధన్ నాయక్ మాజీ దేవాలయ చైర్మన్ పచ్చు నాయక్ బాషా నాయక్ మాజీ ఎంపీటీసీ నెహ్రూ నాయక్ ఆలయ పూజారులు అమ్మవారి వంశస్తులు వెంకటేశ్వర్లు రామ్మోహన్ రవి నాయక్ మరియు ఎర్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు.బందోబస్తు నిర్వహించిన వాడపల్లి పోలీస్ వారికి ఆలయ ఈవో గుజ్జుల కొండారెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సిపిఐ పార్టీ జిల్లా మహాసభలు విజయవంతం చేయాలి




శివంపేట,జూన్ 24,మన సాక్షి:
మెదక్ జిల్లా నియోజకవర్గ కేంద్రమైన నర్సాపూర్ లో ఈనెల 27న మెదక్ జిల్లా సిపిఐ పార్టీ మహాసభలను మెదక్ జిల్లా సిపిఐ పార్టీ ప్రధాన కార్యదర్శి పీఎం కాలేక్. అన్నారు.నర్సాపూర్లో ఉన్న సిపిఐ పార్టీ కార్యాలయంలో మహాసభలన్ నిర్వహించనున్నట్లు ఆయన ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. మెదక్ జిల్లాలోని ఆయా మండలాల నుండి గ్రామాల నుండి సిపిఐ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని మెదక్ జిల్లా సిపిఐ పార్టీ మహాసభలను విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఆయా మండలాల సిపిఐ పార్టీ కార్యదర్శులు విజయలక్ష్మి మెదక్, శివంపేట చింతల కిషన్,రామాయంపేట ఖదీర్,నిజాంపేట్ బాలా గౌడ్, చిలిపిచేడ్ జయ రాజ్,నర్సాపూర్ రమేష్ గౌడ్,కౌడిపల్లి రాజు నాయక్, నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# కంచె వేసిన వారి పై చర్యలు తీసుకోవాలి



**శివంపేట,జూన్ 24,మన సాక్షి:**
మెదక్ జిల్లా శివంపేట మండలంలోని మగ్గంపూర్ వ్యవసాయ పంట పొలాలకు వెళ్లే దారిపై దారి లేకుండా అడ్డంగా కంచె వేస్తున్న వారిపై శివంపేట మండల తాసిల్దార్ కమలాద్రి కి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కే సుదర్శన్ గౌడ్ ఆధ్వర్యంలో రైతుల వినతిపత్రం అందజేశారు. శిరసాని కుంట విచారణ చేసి చర్యలు తీసుకోవాలని వారు అధికారులు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో రైతులు రాజు చౌకత్ అలీ. యాదగిరి రైతులు ఉన్నారు

# 2వ తేదీలోపు పంచాయతీ కార్మికుల వేతనాలు చెల్లించాలి



**శివంపేట,జూన్ 24,మన సాక్షి:**
ఆయా గ్రామ పంచాయతీల కార్మికుల వేతనాలు ప్రతినెల రెండవ తేదీ లోపు చెల్లించాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రమైన శివంపేట ఎంపీడీవో కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ నరేందర్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తమ తమ ఖాతాలో రెండవ తేదీ లోపు పంచాయతీ కార్మికులు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆయా గ్రామ పంచాయతీల కార్మికుల సమస్యలను పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు తదితరులు ఉన్నారు

# టియుడబ్ల్యూజెఐజేయు 3వ మహాసభ సన్నాహక సమావేశం




**జగిత్యాల,జూన్24,(మన సాక్షి)జగిత్యాల** జిల్లా కేంద్రంలో టియు డబ్ల్యూజె, ఐజెయూ జగిత్యాల జిల్లా శాఖకు సంబంధించిన మహా సభ సమావేశం బుధవారం ప్రెస్ క్లబ్ సొంత భవనంలో జరిగింది ఈ సమావేశంలో మొదటగా ఇటీవల వరంగల్ ఈనాడు జిల్లా ప్రతినిధి దత్తు రెడ్డి, ఆకస్మికంగా మృతి చెందడంతో రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. అనంతరం టియూడబ్ల్యూజే మూడవ మహాసభ సన్నాహక సమావేశం జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు చీటీ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ఎన్నికల నిర్వహణ అంశంపై రాష్ట్ర జిల్లా నాయకులు సీనియర్ పాత్రికేయులు సూచనల మేరకు జులై 9న జరగబోయే మహాసభ నిర్వహణ ఏర్పాట్ల కొరకై పలు నిర్ణయాలు తీసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో టియూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జె సురేంద్ర కుమార్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగుల గోపాలచారి జిల్లా కార్యదర్శి ఎ.ప్రదీప్ కుమార్ ల తోపాటు పాత్రికేయులు పాల్గొన్నారు.

## విద్యుత్ అంతరాయం...!

నారాయణపేట రూరల్, జూన్ 24, మన సాక్షి :
నారాయణపేట మండలం పేరపళ్ళ 33/11. కె.వి. ఉప విద్యుత్ కేంద్రం పరిధిలో ఉన్న పేరపళ్ళ పీడర్ మరమ్మత్తు పనుల కారణంగా బుధవారం ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 1:30 వరకు ఈ పీడర్ కు విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ సాయినాథ్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. అలాగే నారాయణపేట మండలం సింగారం 33/11 కె.వి. ఉప విద్యుత్ కేంద్రంలో శేర్నపల్లి 11.కె.వి. ఫీడర్ మరమ్మత్తు ఉన్నందున ఈ ఫీడర్ కు మధ్యాహ్నం 2:30 నుండి 5:30 వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు, రైతులు ఈ ఆంతరాయానికి సహకరించాలని ఏఈ సాయినాథ్ రెడ్డి కోరారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి




**మదనపల్లి, జూన్ 24, మన సాక్షి:**
బలిజ (కాపు) సంఘం జిల్లా నేతగా వివిధ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాటుపడతానని అన్నమయ్య జిల్లా బలిజ (కాపు) సంఘం అధ్యక్షులు, కీలక టిడిపి నాయకులు అంగళ్ళు శెట్టి సీతారాం అన్నారు. అంగళ్ళులోని టిడిపి కార్యాలయంలో జరిగిన సమావేశంలో వివిధ పార్టీల నాయకులు అతన్ని సన్మానించారు. యువ కాపు నాడు రాజంపేట పార్లమెంటరీ అధ్యక్షులుగా కూడా వున్న శెట్టి సీతారాం ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల సమస్యలపైనా కర్తవ్యాన్ని మరువకుండా పని చేస్తానన్నారు. సామాజిక న్యాయం కోసం ప్రతి రోజూ గుర్తు చేసుకుంటానన్నారు. అన్ని వర్గాల వారికి సమాన న్యాయం జరగాలన్నదే తన ప్రధాన అభిమత మని చెప్పారు. ముఖ్యంగా పేద బలహీన మధ్య తరగతి వర్గాలకు వివిధ సమస్యలు ఉంటాయన్నారు. ఇప్పటికే పలు గ్రామాల్లో పర్యటించి స్థానిక సమస్యలను గుర్తించి వాటిని అటు ప్రభుత్వానికి ఇటు అధికార యంత్రాంగానికి నివేదిస్తున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో మరింతగా ఊహించని స్థాయిలో కార్యక్రమాలు కొనసాగించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే అంగళ్లులో బెంగళూరు వైదేహి కార్పొరేట్ ఆసుపత్రిచే వైద్య శిబిరాన్ని నిర్వహించామన్నారు.బ్రాహ్మణఒడ్డుపల్లిలో పారిశుద్ధ్య కార్యక్రమాన్ని సొంత నిధులతో నిర్వహించామన్నారు. అంగళ్లులో ప్రతి ఇంటికి మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని ఉద్దేశించామన్నారు. ఇలా వివిధ నిస్వార్థ సేవా కార్యక్రమాలు అన్ని సామాజిక వర్గాలకు న్యాయం జరిగేలా చిత్తశుద్ధితో పని చేస్తామన్నారు. ఎవరికి ఎలాంటి సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకు వస్తే సాధ్యమైనంత వరకు సత్వరం పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దారం అనిత, మల్లికార్జున నాయుడు, కామకోటి ప్రసాద రావు, వైజీ రమణ, పి సురేంద్ర యాదవ్, వైజీ సురేంద్ర, జంగా రాఘవరెడ్డి, తిమ్మ రాయుడు, మనోజ్, కాకర్ల సుధీర్ తో పాటు టిడిపి, జనసేన, కాపు సంఘం తదితర నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## అడవి పందులను తరలిస్తున్న వాహనం పట్టివేత..!



నారాయణపేట టౌన్, జూన్ 24, మన సాక్షి :నారాయణపేట పట్టణ పోలీసు సోమవారం రాత్రి జలాల్పూర్ చెక్ పోస్ట్ వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా కర్ణాటకకు చెందిన బొలెరో వాహనంలో నాలుగు అడవి పందులను తరలిస్తుండగా సీఐ శివశంకర్ ఆధ్వర్యంలో ఎస్సై వెంకటేశ్వర్లు, పోలీసులు పట్టుకున్నారు. ఇట్టి అడవి పందులను కర్ణాటక రాష్ట్రంలోని దేవ దుర్గా తాలూకా భూమన కొండకు చెందిన 11 మంది వేట కుక్కల సహాయంతో యానగుంది మరియు దామరగిద్ద పరిసర ప్రాంతాల్లో వేటాడి వాటిని దేవదుర్గ కు తరలిస్తుండగా పట్టుకున్నట్లు ఎస్సై తెలిపారు. వేట కుక్కలు కరవడం వల్ల నాలుగు అడవి పందులు చనిపోయినాయని ఎస్ఐ తెలిపారు. బొలెరో ను మరియు పందులను స్వాధీనం చేసుకొని వాటిని వేటాడి తీసుకెళ్తున్న బొలెరో డ్రైవర్ అప్పన్నతో పాటు ఎల్లప్ప అనే వ్యక్తిని అదుపులోకి తీసుకోవడం జరిగింది. మిగతా వ్యక్తులు పోలీసువారిని చూసి వేట కుక్కలతో సహా పారిపోయినారని తెలిపారు.ఇట్టి విషయంలో దేవ దుర్గా తాలూకా భూమన కొండకు చెందిన 12 మంది పైన కేసు నమోదు చేసి బొలెరో వాహనాన్ని స్వాధీనం చేసుకొని సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు. అడవి పందులను వెటర్నరీ డాక్టర్ ద్వారా పోస్టుమార్టం నిర్వహించడం జరిగిందన్నారు.

## మనువాద సిద్ధాంతాన్ని వ్యాప్తి చేస్తున్న బిజెపి, బిఆర్ఎస్..!

**- రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ రామచంద్రనాయక్**



సూర్యాపేట,జూన్ 24,మన సాక్షి:
బిజెపి,బిఆర్ఎస్ఎస్ లు దేశంలో మనువాద సిద్ధాంతాన్ని వ్యాప్తి చేస్తూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల అనచివేతకు పాల్పడుతున్నారని డోర్నకల్ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ రామచంద్రనాయక్ అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని రెడ్డి హాస్టల్ లో మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణరెడ్డి సహకారంతో మాజీ ఎంపిపి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ధరావత్ వీరన్న నాయక్ అధ్యక్షతన జరుగుతున్న ఉమ్మడి నల్గొండ జిల్లా ఆదివాసి బునియాది కార్యకర్తల శిక్షణా శిబిరానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బిజెపి ఆర్ఎస్ఎస్ లు మతోన్మాదాన్ని పెంచి పోషిస్తున్నాయని ప్రజల మధ్య చిచ్చు పెట్టి విభజించే విధానాన్ని అవలంబిస్తున్నాయని అన్నారు. కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే అన్ని వర్గాలను సమానంగా ఆదరిస్తుందని, దళితులకు మైనార్టీలకు ఆదివాసీలకు కాంగ్రెస్ పార్టీలోనే రక్షణ లభిస్తుందని అన్నారు. ఆదివాసీల భూములను వారికి అప్పగించే విధంగా కాంగ్రెస్ పార్టీ అనేక చట్టాలను తీసుకొని వచ్చిందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ పేదల పక్షపాతం అని ఇందిరాగాంధీ గరీబి హటావో నినాదంతో పాటుగా భూసంస్కరణ చట్టం తీసుకువచ్చి లక్షలాది ఎకరాలని పేదలకు పంచారని ఆయన అన్నారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలే ఈనాడు దేశాన్ని ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రపంచంలో నాలుగవ ఆర్థిక శక్తిగా నిలబడడటానికి తోడ్పడ్డాయని అన్నారు. మన్మోహన్ సింగ్ ప్రభుత్వంలో హయాంలో ఉపాధి హామీ పథకం,
సమాచార హక్కు చట్టము, భూసేకరణ నియంత్రణ చట్టం లాంటి చట్టాలను తీసుకొని వచ్చి పేదలకు రక్షణ కల్పించారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడైనా సరే రాజ్యాంగ పరిరక్షణ కోసం పాల్పడుతుందని రాజ్యాంగ పరిరక్షణ కోసమే రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా 4400 కిమీ భారత్ జోడో చేపట్టారని చెప్పారు. అన్ని వర్గాల ప్రజలను కలుపుతూ సామాజిక సమైక్యతను దేశ సమగ్రతను కాపాడటానికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవలాల్ జయంతి ని ప్రభుత్వ సెలవుగా గుర్తించిందని, రాష్ట్రంలో నలుగురు ఎస్పీలు ఎస్టీలని, ట్రైకారగ చైర్మన్ తో పాటు కార్యదర్శి కూడా ఎస్టీలని, సింగరేణి ఎం డిగా ఎస్టీకి చెందిన వ్యక్తిని నియమించారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్, ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ కోటియా నాయక్ భూక్యా, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్, ప్రోగ్రామ్ ఇంచార్జీ లింగం నాయక్, బాబు నాయక్, నాగేశ్వర్ నాయక్, శ్రీను, మల్లికార్జున్, శివ నాయక్, ధరవాత్ వీరన్న పలువురు బంజారా ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతితులు, నాయకులు పాల్గొన్నారు.

## చట్టాలు ప్రజల రక్షణ కోసం ఏర్పాటు

**- జరిమానా మార్పు కోసమే- జిల్లా ఎస్పీ కె.నరసింహ**




సూర్యాపేట,జూన్ 24,మన సాక్షి:చట్టాలు ప్రజల రక్షణ కోసం ఏర్పాటు చేయబడ్డాయని, జరిమానా విధించడం అనేది మనలో మార్పు కోసమేనని జిల్లా ఎస్పీ కే నరసింహ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పబ్లిక్ క్లబ్ లో సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ పోలీసులు, పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణ మరియు మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ అవగాహన సదస్సు నందు జిల్లా ఎస్పీ నరసింహ , ఆర్ తి ఓ సురేష్ రెడ్డి పాల్గొన్నారు. హాజరైన ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణ మరియు డ్రగ్స్ నిర్మూలన, డ్రగ్స్ వినియోగం వల్ల సమాజంలో జరుగుతున్న అనర్థాలు, యువతపై వాటి దుష్ప్రభావం మొదలగు అవగాహన కల్పించారు. డ్రగ్స్ గంజాయి లాంటి మత్తు పదార్థాల జోలికి వెళ్ళమని ఆటోడ్రైవర్లతో ప్రతిజ్ఞ చేయించారు. యాంటి డ్రగ్ సోల్జర్ సెల్ఫీ ఫ్లెక్సీ వద్ద ఆటో డ్రైవట్లతో సెల్ఫి ఫోటోలు దిగడం జరిగినది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఆటో డ్రైవర్స్ వాహనాలు కండిషన్లో ఉంచుకోవాలి వాహనాలు నడిపేటప్పుడు సౌండ్ బాక్సు వినియోగించవద్దు, తప్పుల నుండి మంచి పాఠాలు నేర్చుకుని జాగ్రత్తగా ఉండాలన్నారు.

## మాదకద్రవ్యాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత:ఎస్పీ

డ్రగ్స్, గంజాయి లాంటి మత్తు పదార్థాల నివారణ కోసం ప్రజల్లో అవగాహన కల్పించడంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వము తెలం గాణ రాష్ట్ర పోలీస్ యా ంటి నార్కోటిక్ బ్యూరో ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మాదకద్రవ్యాల వల్ల జరిగే అనర్థాలు, సమాజంలో జరిగే మంచి చెడులపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు.మాదకద్రవ్యాల మత్తులో ఘోరమైన నేరాలకు కూడా వెనకాడడం లేదని తెలిపారు. ఇలాంటి మాదకద్రవ్యాలు మత్తు నుండి మన సమాజాన్ని మన పిల్లలను మనం రక్షించుకోవాలని సూచించారు. మాదకద్రవ్యాలు వద్దు మంచి జీవితం ముద్దు అంటూ అవగాహన కల్పించి ఇలాంటి వాటిని వినియోగించిన రవాణా చేసిన, సరఫరా చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం యాంటీ డ్రగ్స్ సోల్జర్ ఫ్లెక్సీ తో ఆటో డ్రైవర్లతో కలిసి ఎస్పీ ఆర్టీవో సెల్ఫీ ఫోటోలు దిగి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం ఏర్పాటు చేసిన సూర్యాపేట ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం మరియు పట్టణ ఎస్సై ఆంజనేయులు ఈ కార్యక్రమానికి హాజరైన ఆటో డ్రైవర్లను ఎస్పీ అభినందించారు.

## అసభ్యకర పోస్టులు పెట్టిన వారిపై కేసు నమోదు చేయాలి



నల్గొండ, జూన్ 24,మన సాక్షి:
నల్గొండ జిల్లా కేతేపల్లి గ్రామం కొప్పుల సునంద, కోడలిపై సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు పెట్టిన కొప్పుల ప్రదీప్ రెడ్డి పై చట్టపరమైన చర్యలు తీసుకోని, అతనిపై కేసు నమోదు చేయాలని కేతేపల్లి గ్రామానికి చెందిన కొప్పుల శ్రీనివాస్ రెడ్డి, సునందలు డిమాండ్ చేశారు. మంగళవారం నల్గొండలోని ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ కొప్పుల ప్రదీప్ రెడ్డి మా కుటుంబ సభ్యుల పైన తప్పుడు ఆరోపణలు చేస్తూ కేతేపల్లి గ్రామ, రెడ్డి సంఘం వాట్సప్ గ్రూపుల లో తప్పుడు పోస్టులు పెట్టి మా కుటుంబ సభ్యుల క్యారెక్టర్ ను అసభ్య పదజాలంతో మాకు తలవంపులు తెచ్చేలా పోస్టులు పెట్టారని తెలిపారు. ఇట్టి విషయం పై ఎస్పీ శరత్ చంద్ర పవార్ కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. వెంటనే సోషల్ మీడియాలో పెట్టిన అభ్యంతర పోస్టులను వెంటనే డిలీట్ చేయాలని కోరారు.

## బోనాలకు పక్కగా ఏర్పాట్లు

– కార్వాన్ డిప్యూటీ కమిషనర్ శశిరేఖ



రాజేంద్రనగర్,జూన్ 24, మన సాక్షి:
బోనాల పండుగకు పక్కాగా ఏర్పాట్లు చేస్తున్నామని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామని కార్వాన్ డిప్యూటీ కమిషనర్ శశిరేఖ తెలిపారు. మంగళవారం ఆమె గోల్కొండ జగదాంబికా ఆలయ ట్రస్టీ కమిటీ చైర్మన్ చంటిబాబు, ఇతర కమిటీ సభ్యులతో కలిసి లంగర్ హౌస్ లో ఏర్పాటు చేయనున్న మంత్రుల స్వాగత సభా ప్రాంగణ స్థలాన్ని పరిశీలించారు. అక్కడ పైప్ లైన్ పనులు జరగడంతో ప్యాచ్ వర్కులు పూర్తి చేశారు.
అనంతరం ఆమె మాట్లాడుతూ.. గోల్కొండ కోటలో ఇప్పటికే జిహెచ్ఎంసి పరంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో నాగులపల్లి శ్రీకాంత్, సంతోష్ గౌడ్, ఆకుల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# టేక్మాల్ మండల రైతు వేదికలలో రైతు భరోసా సంబురాలు

టేక్మాల్ జులై 24 మన సాక్షి:
టేక్మాల్ మండల పరిధిలోని టేక్మాల్ కుసంగి ఎలకుర్తి ఎల్లుపేట రైతు వేదికలలో మంగళవారం సాయంత్రం నాలుగు గంటలకు ముఖ్యమంత్రి నిర్వహించిన రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమంలో వీడియో కాన్ఫరెన్స్ లో రైతు భరోసా నిధుల కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పలుచోట్ల పాల్గొన్నారు అనంతరం టేక్మాల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా.. 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా నిధులు విడుదల చేసి ఇప్పటి వరకు 1 కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాలకురైతు భరోసా అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదన్ని ఆయన అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు ఏఐసీసీ అధ్యక్షులు మల్లి కార్జునా ఖర్గే కు, సోనియా గాంధీ గాంధీ రాహుల్ గాంధీ కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు తుమ్మల నాగేశ్వరరావు కి కాంగ్రెస్ పార్టి మంత్రి వర్గానికి అందరికి ధన్యవాదాలు తెలిపారు గతంలో ఎకరాకు పది వేల రూపాయలు ఇవ్వగా ఇప్పుడు మన కాంగ్రెస్ ప్రభుత్వం ఎకరాకు 12 వేల చొప్పున అన్ని వ్యవసాయ భూములకు అందించిందన్నారు ఏడో రోజు 15 ఎకరాల వరకు రూ.513.13 కోట్ల నిధులు విడుదల చేశారు అని ఏడు రోజుల్లో మొత్తం 67.01 లక్షల మంది రైతులకు రూ.8284.66కోట్లు జమ చేశారని తెలిపారు.16వ తేదీన ఈ నిధుల విడుదల ప్రారంభించాంగా.. 100 శాతం వ్యవసాయ భూములను రైతు భరోసా నిధులు ప్రజా ప్రభుత్వం పూర్తిచేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి రాంప్రసాద్ టేక్మాల్ మండల ఎన్ఎస్ యుఐ రాష్ట్ర కార్యదర్శి మహేష్ రెడ్డి మెదక్ జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ మజార్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజేష్ గౌడ్ సహకార సంఘం డైరెక్టర్ పులి సత్యం టేక్మాల్ టౌన్ అధ్యక్షులు బత్తుల కిషోర్ సర్వాణి లక్ష్మణ్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# రైతుల విజయోత్సవ సంబరాలు



మందమర్రి రూరల్,జూన్ 24,మన సాక్షి:
తెలంగాణ కాంగ్రెస్ సర్కారు చెప్పిన విధంగా తొమ్మిది రోజులలో 9 వేల కోట్ల రూపాయలను రైతు భరోసా పథకాన్ని అమలు చేసి రైతుల ఖాతాలలో జమ చేసినందున మంగళవారం రోజు మందమర్రి మండలం సండ్రోన్ పల్లి రైతు వేదికలో రైతులు విజయోత్సవ సంబరాలను నిర్వహించి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు వంశీకృష్ణల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మందమర్రి మండలం అధ్యక్షులు నీలయ్య. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గందె రామ్ చందర్ మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసిందని అలాగే రైతు భరోసా పథకాన్ని ఎకరానికి 6000 రూపాయలతో రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని అన్నారు. గతంలో ఏ ప్రభుత్వాలు ఈ విధంగా రైతులను పట్టించుకోలేదని తెలియజేశారు. రైతుల కష్టాలను రైతును రాజును చేసే దిశగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుకు వెళుతుందని అన్నారు .ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల మాజీ సర్పంచులు నాయకులు మండల పార్టీ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు

# స్వచ్ఛందంగా సంపూర్ణంగా పేట బంద్



నారాయణపేట టౌన్, జూన్ 24, మన సాక్షి :
నారాయణ పే గాట జిల్లా కేంద్రం లొ తక్షణమే ఏరియా ఆసుపత్రి ఏర్పాటు చేయాలనీ బి జె పి ఆధ్వర్యంలో మంగళవారం పేట పట్టణం బంద్ నిర్వహించారు. పది కిలోమీటర్ల దూరంలో ఉన్న అప్పక్పల్లి దగ్గర ఉన్న ప్రభుత్వ వైద్య కళాశాల కు మార్చిన జిల్లా ఆసుపత్రి కి రోగులు వెళ్ళిందుకు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే ఏరియా ఆసుపత్రిని పట్టణంలో ఏర్పాటు చేయాలని బిజెపి రాష్ట్ర నాయకుడు నాగరావు నామాజీ డిమాండ్ చేశారు. వ్యాపారస్తులు, విద్యాసంస్థలు, ప్రజలు స్వచ్ఛందంగా దుకాణాలు మూసివేసి సంపూర్ణంగా బందుకు సహకరించారు. ఉదయం నుంచి బిజెపి నాయకులు ఆర్టీసీ బస్ డిపో ఎదుట బైఠాయించి బస్సులు బయటకు రాకుండా అడ్డుకొని నిరసన తెలిపారు. ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇట్టి బందులో బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి రఘురామయ్య గౌడ్, పట్టణ అధ్యక్షుడు పోషల్ వినోద్, బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు మణిశంకర్, పట్టణ మాజీ అధ్యక్షుడు మిర్చి వెంకటయ్య, సిద్ధి వెంకట రాములు మాజీ కౌన్సిలర్లు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి అడుగు ధైర్యవంతులకు నివాళి




శేరిలింగంపల్లి,జూన్ 24,మన సాక్షి:
తన 50వ పుట్టినరోజున ఆపరేషన్ సిందూర్,పహల్గాం దాడి మరియు విమాన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి జ్ఞాపకార్థంగా వారికి సంఘీభావంగ తెలిపిన టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి జగదీశ్వర్ గౌడ్ .మంగళవారం బొటానికల్ గార్డెన్ నందు శ్రీ కృష్ణ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 5 కే రన్ లో పాల్గొని నివాళులు అర్పించారు వి జగదీశ్వర్ గౌడ్ .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవలి విషాద సంఘటనల నేపథ్యంలో,ఈ సంవత్సరం నా పుట్టినరోజును సాదాసీదాగా జరుపుకుంటున్నాను అని అన్నారు.ఇది ఉత్సవంగా కాదు మౌనాన్వితమైన ఆవిష్కరణగా, ఇటీవల జరిగిన విషాద సంఘటనల్లో ప్రభావితులైన వారికి గౌరవంగా,ఆపరేషన్ సిందూర్, పహల్గాం దాడి విమాన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి జ్ఞాపకార్థంగా పరుగెత్తడం గొప్పగా ఉందని అన్నారు.మీరు 5కే పరుగు లేదా నడకలో పాల్గొనడం, విద్యార్థులకు పుస్తకాల పంపిణీ చేయడం,ప్రజలకు సహాయం చేయడం ద్వారా మీరు నా కోసం చేసే గొప్ప మద్దతు అవుతుందని కార్యకర్తలకు సూచించారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలు,నాయకులు, శ్రేయోభిలాషులు, ఎహిళలు,యువకులు తదితరులు పాల్గొన్నారు

# కట్టైకోల కోదండ ఆశయ సాధనకు ఉద్యమించాలి




నేలకొండపల్లి, జూన్ 24,మన సాక్షి:
వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు అమరజీవి కట్టేకోల పెద్ద కోదండమ్ ఆశయ సాధనకు ప్రతి కార్యకర్త ప్రజా సమస్యలపై ఉద్యమించాలని సిపిఐ(ఎం) మండల కార్యదర్శి కె.వి.రామిరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని బోదులబండ గ్రామంలో కట్టైకోల కోదండమ్ 33 వ వర్ధంతిని పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత ఆయన స్తూపం వద్ద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు కట్టైకోల వెంకటేశ్వర్లు, పార్టీ శాఖ కార్యదర్శి కొరదల సీతారాములు, చింతలపాటి భాస్కర్,చిన్నికృష్ణ, ప్రజానాట్యమండలి కళాకారులు కాల్వ కోటేశ్వరరావు, గాదే వెంకటేశ్వర్లు, కండక్టర్ వెంకటేశ్వర్లు, జగదీష్, గుండు వీరభద్రం, అనంతు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# టీజేఎస్ లో చేరిన ఉద్యమ నాయకులు



నేలకొండపల్లి, జూన్ 24,మన సాక్షి:తెలంగాణ జన సమితి వ్యవస్థాపకులు, ఎమ్మెల్సీ కోదండరామ్ సమక్షంలో ఖమ్మం జిల్లా తెలంగాణ ఉద్యమ జేఏసీ నాయకులు పార్టీలో చేరారు. ఖమ్మం జిల్లా ఉద్యమ జేఏసీ అధ్యక్షుడు మాదాసు శ్రీనివాసరావు, తీగ రాములు మంగళవారం హైద్రాబాద్ లో టీజేఎస్ కార్యాలయంలో కోదండరామ్ సమక్షంలో చేరారు. వీరికి పార్టీ కండువా కప్పి సాదారంగా అహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు....జిల్లాలో పార్టీ ని తిరుగులేని శక్తి గా నిలపాలని సూచించారు. గ్రామ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలని పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నాటికి జిల్లా లో పార్టీ ని మరింత పటిష్టంగా నిలపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ. నాయకులు బాబు, నాగేశ్వరరావు, బెల్లంకొండ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రవేట్ పాఠశాలలో ఫీజుల నియంత్రణ చేయాలి



నేలకొండపల్లి, జూన్ 24,మన సాక్షి:జిల్లాలో ప్రవేట్ పాఠశాలల ఫీజుల పై నియంత్రణ చేయాలని జిల్లా కలెక్టర్, డీఈవో లను ఆఫ్ ఈస్ట్ జోన్ సభ్యుడు పసుమర్తి శ్రీనివాస్ కోరారు. మంగళవారం కలెక్టర్ అనుదీఫ్ దురిశెట్టి, డీఈఓ ఎస్.సత్యనారాయణ లను కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.... ప్రభుత్వ పాఠశాలలో కనీస సౌకర్యాలు కల్పించకపోవటం తో ప్రవేట్ పై వెళ్తున్నారని అన్నారు. విద్యా హక్కు చట్టం ప్రకారం 25 శాతం సీట్లు రిజర్వేషన్ ను వెంటనే అమలు చేయాలని కోరారు. ప్రవేట్ పాఠశాలల యాజమాన్యం ఫీజుల దోపిడి చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బ్రతికించుకోవాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు అన్ని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రవేట్ పాఠశాలల దోపిడిని అరికట్టకపోతే ప్రత్యక్ష ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# 9న సమ్మె నోటీసును మున్సిపల్ కమిషనర్ కు అందజేత



నారాయణపేట టౌన్, జూన్ 24, మన సాక్షి :
దేశవ్యాప్తంగా జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో నారాయణపేట మున్సిపల్ ఉద్యోగ కార్మికులు పాల్గొంటున్నట్లు మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్ కు మంగళవారం తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) అధ్వర్యంలో సమ్మె నోటీసు అందజేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ కార్మికులకు నష్టం కలిగించే నాలుగు కార్మిక కోడ్లు రద్దు చేయాలని, మున్సిపల్ ఉద్యోగులకు కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని కోరుతు జూలై 9 నజరిగే దేశవ్యాప్త సమ్మెలో మున్సిపల్ ఉద్యోగ కార్మికులందరూ పాల్గొంటున్నట్లు తెలిపారు. పెరుగుతున్న ధరల కనుగుణంగా ఉద్యోగ కార్మికులకు కనీస వేతనం పెంచాలని కోరారు.కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ పద్ధతిలో ఉద్యోగం అభద్రత బావనలో పనిచేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సమ్మె నోటీసు అందజేసిన వారిలో మున్సిపల్ యూనియన్ నాయకులు గణేష్, ఆశప్ప, నరసింహ తదితరులు ఉన్నారు.

# పార్టీ అభివృద్ధికి పని చేయాలి

## – బిజెపి నేత బాలాజీ సూర్య వంశీ



రాజేంద్రనగర్, జూన్ 24, మన సాక్షి :
నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నేతలు పార్టీ అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పనిచేయాలని కార్వాన్ నియోజకవర్గం నానల్ నగర్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు బాలాజీ సూర్య వంశీ సూచించారు. డివిజన్లో వివిధ మోర్చాలకు ఆయన మంగళవారం అధ్యక్షులను నియమించారు. ఎస్సీ మోర్చా ప్రెసిడెంట్ గా విద్యాసాగర్, ఓబీసీ మోర్చా ప్రెసిడెంట్ గా రాజేష్, మహిళా మోర్చా అధ్యక్షురాలిగా అనురాధ, యువ మోర్చా అధ్యక్షుడిగా వెంకటేష్, అదేవిధంగా మైనార్టీ మోర్చా అధ్యక్షురాలిగా మియాబాయ్ ని నియమించి ఆయన నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా బాలాజీ సూర్య వంశీ మాట్లాడుతూ.. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రతి గడపకు తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి అమర్ సింగ్, పలువురు నేతలు పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన రైతు భరోసా సంబరాలు



మంగపేట, జూన్ 24 మన సాక్షి:
రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోకన్న సూచనల మేరకు,మంగపేట మండల కేంద్రంలోని వైస్సార్ విగ్రహం వద్ద కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చౌలం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు భరోసా పథకం నుండి ఖరీఫ్ సాగుకు పెట్టుబడి సాయం క్రింద నేరుగా రైతుల అకౌంట్ కు డబ్బులు జమ అయినా సందర్భంగా నిర్వహిస్తున్న సంబరాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి, హాజరై తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి %ఁ% స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్కకి, రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ %ఁ% రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, చిత్ర పఠలకు పాలాభిషేకం చేశారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో కోటి ముప్పై తొమ్మిది ఎకరాలకు సకాలంలో ఖరీఫ్ పంటకు పెట్టుబడి సాయం క్రింద ప్రతి ఎకరాకు 6 వేల రూపాయలు రైతు భరోసా నిధులు విడుదల చేశారు
రైతు భరోసా నిధులు అందించినందుకు గాను మండలం లోని రైతన్న లతో పాటుగా రైతు భరోసా సంబరాలను మండల కేంద్రం లో టపాకులు కాల్చి ఘనంగా నిర్వహించారు కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతన్నలా పార్టీ రెండు లక్షల రూపాయల రుణమాఫీ, రైతు భరోసా, సన్న వడ్లకు క్వింటా కు 500 రూపాయలు బోనస్, ఉచిత కరెంట్, ఇలా అన్నదాత లకు కావాల్సిన పథకాలను అమలు చేస్తున్నా ప్రజా ప్రభుత్వానికి కృతజ్ఞతలు అని రైతన్నలు తెలియజేశారుఈ కార్యక్రమంలో మంగపేట మండలం లోని రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, బ్లాక్ కాంగ్రెస్, మండల, గ్రామ కమిటీ అధ్యక్షుల తో పాటుగా పార్టీ అనుబంధ సంఘాల నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు సహాయం చేయాలి



శేరిలింగంపల్లి,జూన్ 24,మన సాక్షి:
శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, జగదీశ్వర్ గౌడ్ 50వ పుట్టిన రోజును పురస్కరించుకుని వారు ఇచ్చిన పిలుపు మేరకు హాఫీజ్ పెట్/మాదాపూర్ డివిజన్ పరిధిలోని ఖానమెట్,ఇజ్జత్ నగర్ విక్టర్ సెక్షన్,ఓల్డ్ హాఫీజ్ పెట్ గ్రామం ప్రభుత్వ పాఠశాలలో సుమారు 1000మంది విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు శ్రీ కృష్ణ యూత్ నాయకులు వివేక్ గౌడ్,అభిషేక్ గౌడ్,రోహిత్ గౌడ్ . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవలి విషాద సంఘటనల నేపథ్యంలో,ఈ సంవత్సరం పుట్టినరోజును సాదాసీదాగా జరుపుకోవాలని నిర్ణయించుకున్నారని,ఆపరేషన్ సిందూర్,పహల్గాం దాడి విమాన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళులు అర్పించి సేవ కార్యక్రమాలు నిర్వహించాలని జగదీశ్వర్ గౌడ్ పిలుపుమేరకు విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిని చేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు నల్ల సంజీవ రెడ్డి, బలింగ్ యాదగిరి గౌడ్, కనకమామిడి నరేందర్ గౌడ్,కృష్ణ గౌడ్,గంగాల గణేష్ యాదవ్, శ్యామ్,కృష్ణ నాయక్,బ్రహ్మయ్య యాదవ్,కేశవ,కృష్ణ ముదిరాజ్, సుధాకర్ ముదిరాజ్, సుదర్శన్, లక్ష్మణ్,హేమ ంత్,బాబు,సంజు సాగర్,ముజీబ్,వెంకట్ రెడ్డి,కుమార్, వినోద్,ప్రభాకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## భీమా రూ. 3 లక్షలు అందజేత



నేలకొండపల్లి, జూన్ 24 మన సాక్షి:
మండలం లోని గువ్వలగూడెం గ్రామం లో భీమా నిధి రూ.3 లక్షలను బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. గ్రామానికి చెందిన సాయి జ్యోతి స్వయం సహాయక సంఘం సభ్యురాలు రావెళ్ల లక్ష్మి ఇటీవల మృతి చెందారు. ఆమె రుణం ద్వారా ఇన్సూరెన్స్ చెల్లించటంతో రూ.3 లక్షల భీమా నిధి ని మంజూరు చేశారు. మంగళవారం నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్ చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... ప్రతీ ఒక్కరూ ఇన్సూరెన్స్ చెల్లించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ సీసీ సురేష్, గ్రామ పెద్దలు జిల్లపల్లి నాగేశ్వరరావు, వంగూరి వెంకటేశ్వర్లు, వంగూరి రాములు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా సామాగ్రి పంపిణీ




శేరిలింగంపల్లి,జూన్ 24,మన సాక్షి:
విద్యార్థులకు మానసిక వికాసంతో పాటు శారీరక వికాసం కూడా చాలా అవసరమని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ లోగల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తన సొంత ఖర్చులతో రూ. 1 లక్ష రూపాయల విలువగల క్రీడా సామాగ్రిని విద్యార్థులకు కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ. విద్యార్థులకు మానసిక వికాసంతో పాటు శారీరక వికాసం కూడా చాలా అవసరమని విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని ఉద్దేశంతో విద్యార్థులకు క్రీడా సామాగ్రిని పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఒక్కప్పుడు తాను కూడా ఇదే పాఠశాలలో చదువుకుని ఉన్నతమైన స్థాయికి ఎదిగానని, ప్రతిఒక్క విద్యార్థి క్రమశిక్షణగా చదువుకుని ఉన్నతమైన స్థానాలను అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వెంకటయ్య, ఇంచార్జి హెచ్ఎం బల్వంత్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, గోపాల్ యాదవ్, వెంకటేష్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పీ డి కేశవ రెడ్డి, లక్ష్మి, ఉదయ్ కుమారి, దుర్గ భవాని, సూర్యప్రభ, వీరేశం, ధనలక్ష్మి, పద్మావతి, కరుణ, సిద్ధిరామేశ్వర్, నర్సింలు, పద్మజ, పద్మ కుమార్, విజయ తదితరులు పాల్గొన్నారు.

## మద్యానికి బానిసై యువకుడు ఆత్మహత్య..!



ధర్మారం, జూన్, 24,మన సాక్షి:
పెద్దపెల్లి జిల్లా ధర్మారం మండలం దొంగతుర్తి గ్రామంలోని వెంకటేశ్వర స్వామి గుడి దగ్గర భూత గడ్డ సతీష్, 36 సంవత్సరాలు పెద్దపల్లి నివాసుడు అను వ్యక్తి త్రాగుడుకు బానిస అయి, అట్టి తాగిన మైకంలో తన జీవితంపై విరక్తి చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేయగా, సోమ వారం రోజున రాత్రి నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించినాడు, అని అతని భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు అయిన, భూతగడ్డ శ్రీలత దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసినట్టు ధర్మారం ఎస్ఐ శీలం లక్ష్మి తెలిపారు ,

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



చిన్న గూడూరు,జూన్ 24,మన సాక్షి:
చిన్నగూడూర్ మండలం కేంద్రంలో దాశరధి సెంటర్ కాంగ్రెసు పార్టీ మండల అధ్యక్షులు మరబోయిన వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే శాసనసభ డిప్యూటీస్పీకర్ డాక్టర్ రామచంద్రునాయక్ చిత్రపటానికి పాలాభిషేకం చేసారు ,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గునిగంటి కమలాకర్ హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ. రాష్ట్రం ప్రభుత్వం ఏర్పడిదే ఆరు గ్యారెంటీ నిమిత్తం హామీ ఇచ్చిందో అట్టి హామీ ప్రకారం రైతులకు రుణమాఫీ 200 యూనిట్లు విద్యుత్, ఉచితముగా మహిళలకు ఆర్టీసీ బస్సులో ప్రయాణం గ్యాస్ సిలిండర్ 500 రూపాయలకే అలాగే ఇందిరమ్మఆత్మీయ భరోసా , ప్రభుత్వం చేపట్టి ప్రతిష్టాత్మమైన పథకం ఇందిరమ్మ ఇల్లు ,తెల్ల రేషన్ కార్డుకు సన్నబియ్యం అర్హులకు రేషన్ కార్డు పంపిణీ, అదేవిధంగా రైతు భరోసా కార్యక్రమం 16వ తేదీ నుండి 24వ తేదీ వరకు రైతన్నలకు రైతు భరోసా పథకం కింద సుమారు తొమ్మిది వేల కోట్లకు పైబడి ఈరోజు వరకు ఒక కోటి 44 లక్షల మంది రైతుల ఖాతాలో ఒక ఎకరం నుండి సుమారు 15 ఎకరాల వరకు రైతు భరోసా రైతన్నలకు నేరుగా మంగళవారం వరకు రైతు ఖాతాలో జమ అయిందని తెలిపారు,ఈ కార్యక్రమంలో మండలం కాంగ్రెసు ప్రధాన కార్యదర్శిలు సుధగాని నాగేష్, పట్ల రవి కిరణ్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుగులోత్ బిక్కు నాయక్, కేసముద్రం మార్కెట్ డైరెక్టర్ ఆవుల బిక్షం, మైనారిటీ సెల్ అధ్యక్షులు జహంగీర్ పాషా,యూత్ మండల అధ్యక్షులు దాసరి రాజు యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ గాడిపల్లి జీవన్, మండల యూత్ నాయకులు జక్కుల మురళి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దాసరి శ్రీనివాస్, గంగాధరి ఉప్పలయ్య , వాసం సుధాకర్, గంగారబోయిన శ్రీనివాస్,వెంకట్యా, మెగ్య నాయక్, భద్రుపురం యాకన్న శ్రావణ్, దాసరి యాకన్న ,కాంచనపల్లి రమేష్,,పది గ్రామపంచాయతీలు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ రైతులు సుధగాని వెంకటయ్య, పాల్గొన్నారు

## పచ్చదనంతోనే పర్యావరణ సమతుల్యం



శంకర్‌పల్లి,జూన్ 24,మన సాక్షి:
మొక్కలు పెంచడం ద్వారా ఏర్పడే పచ్చదనంతోనే పర్యావరణ సమతుల్యత సాధ్యమని రాష్ట్ర బీజేపీ కౌన్సిల్ సభ్యుడు బసగళ్ల రాములు గౌడ్ అన్నారు. భారతీయ జన సంఘ్ వ్యవస్థాపకుడు శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి (బలిదాన్ దివస్) పీఎం మోదీ అమ్మకు వందనం కార్యక్రమాన్ని పురస్కరించుకుని మంగళవారం శంకర్‌పల్లి మండల పరిధిలోని మాసానిగూడ, మోకిల తండా గ్రామాలలో భాజపా నాయకులు మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా శ్యామాప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ నర్సింలు, భయానంద్, కిషన్ నాయక్, సుబ్బా నాయక్, పార్టీ అధ్యక్షులు ప్రవీణ్, వేణు, విజయ్, శ్రీహరి, ప్రశాంత్, విష్ణు, మహేందర్, భరత్, నర్సింలు, సాయి, శీను, హరి గౌడ్, సుగుణాకర్ రావు, నాగిరెడ్డి, సత్యనారాయణ రెడ్డి, మహిపాల్ రెడ్డి, గోపాల్ రెడ్డి, సత్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి




నారాయణపేట టౌన్, జూన్ 24, మన సాక్షి:
యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని నారాయణపేట రూరల్ ఎస్సై రాముడు అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక వారోత్సవాలను పురస్కరించుకొని నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జాజాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై రాముడు మాట్లాడుతూ సరదా కోసం మొదలైన అలవాటు మత్తులోకి నెడుతోందని, గతంలో సిగరెట్, మద్యంతో సరిపెట్టుకునే యువత ఇప్పుడు నిషా కోసం గంజాయి, మాదకద్రవ్యాల బారినపడి మత్తుకు బానిసలవుతున్నారని అన్నారు. సమాజంలోని మాదకద్రవ్యాల ముప్పును అంతం చేసే లక్ష్యంతో యువత భాగస్వామ్యం కావాలని అన్నారు.మాదక ద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా నిర్మూలన కోసం నషాముక్త్ భారత్ అభియాన్ ద్వారా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు.గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలకు నేటి యువత బానిసలై తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు.యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా ఉండేలా అన్ని పాఠశాలలు, కళాశాలల్లో మాదకద్రవ్యాల వినియోగం కారణంగా కలిగే దుష్ప్రభావాలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఎవరైనా చెడు వ్యసనాలకి మారినట్లయితే తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్ బ్యూరో టోల్ ఫ్రీ నెంబర్ 1908, డయల్ 100 కానీ లేదా లోకల్ పోలీస్ స్టేషన్ సమాచారం ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శనీయము




కల్లూరు,జూన్ 24,మన సాక్షి:
కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతులకి భరోసా కలిగించే పార్టీ అని, నేడు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శనీయమని మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోట్రు అర్జున్ రావు అన్నారు.మంగళవారం ముచ్చవరం రైతు వేదికలో రైతు భరోసా నిధుల విడుదలకు కృతజ్ఞతగా స్థానిక ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్ ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముచ్చవరం క్లస్టర్ ఏ ఈ ఓ పవన్ కళ్యాణ్, పెద్ద కోరుకొండి క్లస్టర్ ఏఈఓ వెంకటలీల, గ్రామ సెక్రెటరీ శ్రీనివాసరావు, విద్యుత్ శాఖ ఏఈ, ఏ ఎల్ ఎం, రైతులు దేవరపల్లి శ్రీనివాసరావు, పాములపాటి మురళి, పాములపాటి వెంకటేశ్వర రావు, కిలారి శ్రీనివాసరావు, రాయి కృష్ణయ్య, నామ సతీష్, సామినేని హనుమయ్య తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో సీనియర్ జర్నలిస్టు సతీమణి మృతి..!



నారాయణపేట టౌన్, జూన్ 24, మన సాక్షి :
నారాయణపేట జిల్లా కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్, బ్రాహ్మణ సేవ సమైక్య జిల్లా అధ్యక్షుడు కొల్లూరు భీం సేన్ రావు భార్య కొల్లూరు నాగలక్ష్మి (49) గుండెపోటుతో మంగళవారం తెల్లవారుజామున ఆకస్మికంగా మృతి చెందింది. ఈ మేరకు మృతురాలి కుటుంబ సభ్యులను డిసిసి మాజీ జిల్లా అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు సత్య యాదవ్, నాగురావు నామాజీ, మాజీ ఏఎంసి చైర్మన్ బండి వేణుగోపాల్, గందె చంద్రకాంత్, శక్తి పీఠం వ్యవస్థాపకులు స్వామి శాంత నంద్ పురోహిత్ , టి యు డబ్ల్యూ జే ఐజేయు జిల్లా అధ్యక్షులు కోయిలకొండ నారాయణ్ రెడ్డి, పాత్రికేయులు తదితరులు బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం



కొడంగల్ జూన్ 24,మన సాక్షి:
కొడంగల్ నియోజకవర్గం కొడంగల్ పట్టణ కేంద్రం లో అంబేద్కర్ చౌరస్తా దగ్గర తెలంగాణ సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పలభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా, మాజీ ఎంపిపి ముద్దప్ప దేశముఖ్ మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు భరోసా డబ్బులు 15 ఎకరాల వరకు డబ్బులు పడ్డాయని రైతులు సంతోషంతో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటాని పాలభిషేకం చేయడం జరిగింది .అదేవిధంగా కొడంగల్ నియోజకవర్గంలో అనేక సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కొడంగల్ మాజీ ఎంపీపీ ముద్దప్ప దేశముఖ్, కృష్ణంరాజు, పిఎసిఎస్ చైర్మన్ కటకం శివకుమార్ గుప్తా,నర్సయ్య నాయక్, మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్, దత్తు నాయక్, మాజీ సర్పంచ్ గోవిందు,, చిన్న కృష్ణంరాజు, పర్వత్ రెడ్డి, రైతులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అసంపూర్తిగా ఇందిరమ్మ నమునా ఇల్లు..!

## నిధుల లేవా లేక..అధికారుల నిర్లక్ష్యమా..!



టేక్మాల్ జులై 24,మన సాక్షి:
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తలపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం నత్తనడకన సాగుతోంది జిల్లాలో ప్రతి మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణ నమూన ఇల్లు నిర్మించి.. గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకునే లబ్ధిదారులకు ఆదర్శంగా నిలవాలనే ఆశయం నీరుగారిపోతోంది. అందుకు నిధుల కొరతాన లేదంటే అధికారుల నిర్లక్ష్యమా అనేది తెలియడం లేదు మెదక్ జిల్లా ఆందోల్ నియోజకవర్గం టేక్మాల్ మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇల్లు నమూన అసంపూర్ణంగానే మిగిలిపోయింది ఇప్పటివరకు ఇందిరమ్మ ఇంటి నమునా స్లాబు గోడల వరకూ పూర్తయినప్పటికీ తలుపులు అమర్చకపోవడంతో ఆ ఇల్లు పశువులకు వీధి శునకాలకు ఆశ్రయంగా మారింది అలాగే
వివిధ పనుల నిమిత్తం తహసిల్దార్ ఎంపీడీవో వ్యవసాయ వెలుగు సమైక్య ఉపాధి హామీ కార్యాలయలకు ఇతర పనులకు వచ్చే వాళ్లు ఈ ఇందిరమ్మ మాడల్ ఇంటి ఆవరణను మూత్రశాలగా ఉపయోగించుకోవడంతో పరిసరాలంతా దుర్వాసన వెదజల్లుతున్నాయి గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకోవాలని ప్రజలకు అవగాహన కల్పిస్తున్న అధికారులు మోడల్ ఇల్లును ఇలా నిర్లక్ష్యం చేయడాన్ని పలువురు విమర్శిస్తున్నారు. కనీసం ఇప్పటికైనా స్పందించాలని ఇందిరమ్మ ఇంటి నమూనాను పూర్తి చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# దేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిన యోగా..!!

## ఆరోగ్యానికి మించిన సంపద లేదు

## అంతర్జాతీయ యోగా మాస్టర్ బ్రహ్మ కుమార్



మదనపల్లి, జూన్ 24, మన సాక్షి:
సుసంపన్న ఆరోగ్యానికి బాటలు వేసే యోగా ఔన్నత్యాన్ని ప్రతి కుటుంబానికి, ప్రతి వ్యక్తికీ చేరువచేసే ఉద్దేశంతో ప్రభుత్వం యోగాంధ్రను విజయవంతంగా నిర్వహించిందని అంతర్జాతీయ యోగా మాస్టర్, మదనపల్లికి చెందిన బ్రహ్మ కుమార్ పేర్కొన్నారు. అంత ర్జాతీయ యోగా దినోత్స వం జిల్లాలో విజయవంతంగా జరగడంతో ఆయన హర్షం వ్యక్తం చేశారు. మదనపల్లి, హార్సిలి హిల్స్ ఆ తర్వాత రాయచోటిలో జరిగిన యోగాంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ ఆధ్వర్యంలో బ్రహ్మ కుమార్ యోగాసనాలు చేయించారు. ఈ కార్యక్రమం విజయవంత కావడం జిల్లా కలెక్టర్ కు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు దక్కడం హర్షణీయమే కాకుండా ఎంతో గర్వకారణమన్నారు. యోగా విశిష్టత ప్రపంచానికి తెలిసి వచ్చిందన్నారు. యోగా ప్రయోజనాలపై అవ గాహన కలిగిందన్నారు. యోగాను ప్రతి వర్గానికి చేరువచేయడంలో సమష్టి భాగస్వామ్యంతో అందరూ యోగాంధ్రను విజయవంతం చేశారన్నారు. జీవితంలో యోగా అంతర్భాగం చేసుకోవాలన్నారు. ఆరోగ్యంగా జీవించడంలో కంటే మించిన సంపద లేదన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలన్నారు. సాంస్కృతిక వారస త్వ సంపద అయిన యోగ సాధనను ప్రపంచానికి చాటి చెప్పడంలో గౌరవ ప్రధాని సఫలీకృతులు అయ్యారన్నారు. యాక్టివ్ యోగ టీం సభ్యులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ గడ్డం లక్ష్మమ్మకు నివాళి



పెన్ పహాడ్,జూన్ 24,మన సాక్షి:
మండల పరిధిలో మచారం గ్రామ మాజీ సర్పంచ్ గడ్డం లక్ష్మమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి తూముల భుజంగ రావు మాజీ సర్పంచ్ అని రెడ్డి వెంకటరెడ్డి , మదన్ మోహన్ రెడ్డి ,మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన డీఎస్పీ మహేందర్



రామసముద్రం జూన్ 24 మనసాక్షి అన్నమయ్య జిల్లా మండల పోలీస్ స్టేషన్ ను మదనపల్లి డిఎస్పి మహేందర్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి, రికార్డులను తనిఖీ చేశారు. పెండింగ్ కేసుల వివరాలను ఎస్సై రమేష్ బాబును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిఎస్పీ మహేందర్ మాట్లాడుతూ..శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని, గ్రామాల్లో పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు. డయల్ 100 ఫిర్యాదులపై వేగంగా స్పందించాలన్నారు. సీసీ కెమెరాలు అవశ్యకత గురించి ప్రజలకు, వ్యాపారులకు అవగాహన కల్పించాలన్నారు. వాహనదారులు మద్యం సేవించి రోడ్లపైకి రాకూడదని ఎటువంటి మత్తు పదార్థాలను వినియోగించారాదని సూచించారు. అక్రమ మద్యం, పేకాట పట్టు బడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.కర్ణాటక భార్డర్ చెక్ పోస్ట్ లను తనికీ చేశారు.లోని ఈ కార్యక్రమంలో ఎస్సై రమేష్ బాబు,హెడ్ కానిస్టేబుల్ లోకేష్, కిరణ్ కుమార్,బాలాజీ, పురుషోత్తం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు .

# వహానాలను తనిఖీ చేసిన ఎస్ఐ దుర్గారెడ్డి



కంగ్టి, జూన్ 24, మన సాక్షి :- సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల రాజారామ్ తండా చౌరస్తా వద్ద మంగళవారం వాహనాలను ఎస్ఐ దుర్గారెడ్డి తమ సిబ్బందితో కలిసి తనిఖీ చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు సరైన ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలని అన్నారు. మైనర్లకు వాహనాలను తల్లిదండ్రులు ఇవ్వద్దని అలాగే సరైన పత్రాలు వాహనాలకు నెంబర్ ప్లేట్లు లేకుండా రోడ్డుపైకి నడిపిస్తే సీజ్ చేస్తామని తెలిపారు. అలాగే ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని వాహనాలకు పెండింగ్ ఛానల్లను కట్టుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ పండరి, గోపాల్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# అమ్మ వెంటే ప్రభుత్వ.. సర్కారు బడికి



పెన్ పహాడ్ జూన్ 24 మన సాక్షి:
సూర్యాపేట జిల్లా పెన్ పహాడ్ మండలం చీదేళ్ల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఎస్జీటీగా పనిచేస్తున్న కొప్పుల శోభ పరెడ్డి వీరారెడ్డి ఎస్ జి టి వెలిదండ తన చిన్న కుమారుడు సిద్దార్థ ఆర్యన్ రెడ్డిని 4 వ తరగతి లో తాను పని చేస్తున్న చీదేళ్ల ప్రాథమిక పాఠశాలలోనే మంగళవారం చేర్పించారు.వారు మన అందరికి ఆదర్శం గా నిలిచారు.'మా పిల్లలను మేం పని చేస్తున్న బడిలోనే చేర్పించడం వల్ల గ్రామస్థులకు నమ్మకం పెరిగి వారి పిల్లలను కూడా చేర్పిస్తున్నార'నిశోభ తెలిపారు.శోభ ని పాఠశాల ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయురాలు ఎం సావిత్రి ,ఉపాధ్యాయులు శీలం రాములు, ఆర్తి సరిత తదితరులు అభినందించారు...

# లక్కీ డ్రా ద్వారా బెస్ట్ అవైలబుల్ పథకం కింద 192 విద్యార్థుల ఎంపిక

## - జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్




సూర్యాపేట
లక్కీ డ్రా ద్వారా బెస్ట్ అవైలబుల్ పథకం కింద 192 విద్యార్థులను ఎంపిక చేయటం జరిగిందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం కలెక్టరెట్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో షెడ్యూల్డ్ కులముల విద్యార్థులకు 2025-26 విద్యా సంవత్సరంలో బెస్ట్ అవెలబుల్ పథకం కింద వివిధ పాఠశాలల్లో 1వ తరగతి డేస్కాలర్, 5వ తరగతి రెసిడెన్షియల్ లో ప్రవేశాలకు మంగళవారం లక్కీ డ్రా నిర్వహించిన కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొన్నారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ 1వ తరగతిలో 94 మంది విద్యార్థులకు, 5వ తరగతి లో 98 మంది విద్యార్థులను లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేయటం జరిగిందని తెలిపారు..ఈ కార్యక్రమంలో షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి దయానంద రాణి, డి ఈ ఓ అశోక్, రెసిడెన్సియల్ జిల్లా కో ఆర్డినేటర్ సి హెచ్ పద్మ, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థలు ఎన్నికలకు జన సమితి కసరత్తు. ధర్మార్జున్



సూర్యాపేట జూన్ 24 మనసాక్షి
రాష్ట్రంలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు జన సమితి కసరత్తు చేస్తున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర ఎన్నికల సబ్ కమిటీ సభ్యులు కుంట్ల ధర్మార్జున్ గోపగాని శంకర్రావు ఆశప్ప నిజన్న రమేష్ లు తెలిపారు. స్థానిక ఎన్నికల్లో పోటీ సాధ్య సాధ్యాలు బల బలహీనతలపై క్షేత్రస్థాయిలో పరిశీలించుట కొరకు రాష్ట్ర పార్టీ అధ్యక్షులు కోదండరాం ఏర్పాటు చేసిన ఈ కమిటీ ఈరోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఖమ్మం కొత్తగూడెం సూర్యాపేట నల్లగొండ బోనగిరి జిల్లా కమిటీల అధ్యక్ష కార్యదర్శులతోటి ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీతో పొత్తు ఉన్నా లేకున్నా పోటీకి సిద్ధం కావాలని కార్యకర్తలు ఈ కమిటీ ముందు తమ అభిప్రాయాన్ని తెలియజేశారు. గ్రామస్థాయి నుండి బూతు స్థాయి నుండి కమిటీల నిర్మాణానికి డబ్బులు లేని రాజకీయ ప్రచారానికి ఇప్పటినుండే కార్యకర్తలంతా సమాయత్తమై ప్రచారానికి వెళ్లాలని ఈరోజు జరిగిన సమావేశం తీర్మానించింది ఈ సమావేశంలో సబ్ కమిటీ సభ్యులతోపాటు సూర్యాపేట జిల్లా అధ్యక్షులు రమాశంకర్ కార్యదర్శి బొడ్డు శంకర్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు సర్దార్ హుస్సేన్ రవి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు దేవదానం ప్రధాన కార్యదర్శి కరుణాకర్ రెడ్డి నల్లగొండ జిల్లా అధ్యక్షులు 14 గోపాల్ రెడ్డి గుండబోయిన నాగేశ్వరరావు బోనగిరి నుండి గిరిబాబు సందీప్ మరియు రాష్ట్ర నాయకులు షేక్ నవి సహాయం , నాగిరెడ్డి పులి పాపయ్య వినయ్ గౌడ్ కొల్లు కృష్ణారెడ్డి సుమన్ నాయక్ సైదా నాయక్ బచ్చలకూరి గోపి రవి నాయక్ కిషోర్ పానుగోటి సూర్యనారాయణ నాగు నాయక్ తదితరులు పాల్గొన్నారు

# ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి




సూర్యాపేట జూన్ 24 మనసాక్షి
వర్షాకాలం ప్రారంభించనున్న నేపథ్యంలో శిథిలావస్థలో ఉన్న ఇండ్లను ఖాళీ చేసి ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని మున్సిపల్ అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం 100 రోజుల ప్రణాళికలో భాగంగా స్థానిక 21వ వార్డులో నిర్వహించిన సమావేశంలో మున్సిపల్ డీఈ సత్యారావు, సానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, శిధిలమైన భవనాల్లో నివసించడం ప్రమాదకరమని, ప్రజలు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అలాగే ఇంటి చెత్తను తడి, పొడి, హానికర మైన చెత్తగా వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అప్పగించాలన్నారు. వీధుల్లో సంచరించే కుక్కల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని, పెంపుడు కుక్కలకు బెల్టులు వేయించి, అవసరమైన టీకాలు వేయించాలన్నారు.వార్డులో మున్సిపాల్టీ సరఫరా చేస్తున్న నీటిని టెస్టింగ్ చేయించడం జరిగిందని, సురక్షిత నీటి వినియోగం పై అవగాహన కల్పించామన్నారు. అంతేగాక, నిరుపేద మహిళలను గుర్తించి స్వయం సహాయక గ్రూపులుగా ఏర్పాటు చేయడం, చిరు వ్యాపారుల కోసం స్ట్రీట్ వెండర్ సంఘాల ఏర్పాటు, వ్యాపార సంస్థల నుండి ట్రేడ్ లైసెన్స్ వసూలు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. శిధిలభవనాల యజమానులకు ముందుగా నోటీసులు జారీ చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏ ఇ తిరుమలయ్య, శ్వేత, ఏ.శ్రీను,జాన్పటి నాగయ్య,గౌసుద్దీన్,మనోజ్,యాదగిరి, శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీవీరాంజనేయ స్వామివారికి ప్రత్యేక పూజలు

రామసముద్రం,జూన్ 24, మన సాక్షి:మండల కేంద్రంలోని బజారు వీధిలో కొలువై ఉన్న అతిపురాతన శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం ఆలయ ప్రధాన అర్చకులు కులశేఖర్ బటర్ ఘనంగా పూజలు నిర్వహించారు. ఉదయం ఆలయ శుద్ధి చేసి అర్చనలు, పంచా మృతాభిషేకాలు, విశేషా అలంకరణలతో భక్తులకు దర్శన బాగ్యం కల్పించారు. స్వామిని దర్శించుకున్న భక్తులకు ఆలయ అర్చకులు కులశేఖర్ బటర్ తీర్థ ప్రసాదాలు అందజేశారు.



# న్యాయశాఖ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు వీరబాబుకు సన్మానం



నల్లగొండ ,జూన్ 24 ,మన సాక్షి:
న్యాయశాఖ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులుగా రెండవసారి ఎన్నికైన మాతంగి వీరబాబును మంగళవారం తన ఛాంబర్ లో టీఎల్ఎఫ్ తెలంగాణ లెక్చరర్స్ ఫోరం నలగొండ జిల్లా అధ్యక్షులు పరిక మధు పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల జరిగిన న్యాయశాఖ ఉద్యోగుల సంఘం ఎన్నికల్లో వీరబాబు తో పాటు 11 మంది ప్యానల్ ఘనవిజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు ఉత్కంఠ భరితంగా జరిగిన ఈ ఎన్నికల్లో 286ఓట్లు కలిగిన న్యాయశాఖ ఉద్యోగులు 250 మంది వారి ఓట్లను వినియోగించుకున్నా రన్నారు భవిష్యత్తులో వీరబాబు ఉన్నత శిఖరాలను హించాలని కోరుకున్నట్లు పరిక మధు స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో గిరిధర్ శ్రీనివాస్ గంగాధర్ తదితరులు పాల్గొన్నాం

# తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు రైతు ఖాతాలలో జమ



పెన్ పహాడ్ జూలై 24 మన సాక్షి:
తొమ్మిది రోజుల్లో 9000 కోట్లు రైతుల ఖాతాలో జమ కావడం వలన రైతులు సంబరాలు జరుపుకున్నారు .మండల కేంద్రంలో రైతు వేదికలో మరియు అనాజిపురం రైతు వేదికలో రైతు భరోసా సంబరాలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించడం జరిగింది. 9 రోజులలో 9000 కోట్లు రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగింది. ఈ శుభ సందర్భంగా రైతు వేదికలలో రైతు భరోసా సంబరాలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పెన్ పహాడ్ రైతు వేదికలో తాసిల్దార్ లాలూ నాయక్, సూర్యాపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆర్థి కేశవులు పాల్గొనగా అనాజిపురం రైతు వేదికలో ఏవో అనిల్ కుమార్, కోడి మురళి, ప్రణయ్, చైతన్య, రైతులు బిట్టు వీరయ్య, దొంగరి వెంకటేశ్వర్లు , మల్లేపల్లి వీరభద్రం , రామకృష్ణ, దాసరి మట్టయ్య, చిన్నబాబు, అన్నమేరి ,ధనలక్ష్మి , హనుమయ్య, తదితర రైతులు పాల్గొనడం జరిగింది

# 9న దేశవక్త సమ్మెను విజయవంతం చేయాలి



నల్లగొండ జూన్ 24,మన సాక్షి:
బిజెపి ప్రజా కార్మిక విధానాలకు నిరసనగా జూలై 9 నా నిర్వహించేదేశవ్యాప్త సమ్మెను జీవన్సం చేయాలని వివిధ కార్మిక సంఘాలకు చెందిన నాయకులు కోరారు మంగళవారం ఐ ఎన్ టి యు సి 327 జిల్లా కార్యాలయంలో జరిగిన ఐక్య కార్మిక సంఘాలు సమావేశంలో ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు అంబటి సోమన్న సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ లక్ష్మీనారాయణ ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రామస్వామి
ఐఎన్టీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జిల్లా కార్యదర్శి శంషాబాద్ వెంకన్న కె ఎస్ రెడ్డి చందు రెడ్డి ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు బి నరసింహ నువ్వు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన చట్టాలను పునసమీక్షించాలని ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నిర్వహించే సభను విజయవంతం చేయాలని కోరారు

# చెన్న రాయ స్వామి ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు దీపారాధన



రామసముద్రం జూన్ 24 మనసాక్షి అన్నమయ్య జిల్లా రామ సముద్రం మండలం లోని అనప్పల్లె కొత్తూరు గ్రామంలో వెలిసిన అతి పురాతన చెన్నకేశవ స్వామి ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు దీపారాధన వైభవం గా నిర్వహించారు .మంగళ వారం ఆలయ అర్చకులు కులశేఖర్ బటర్ చెన్న కేశవ స్వామి ఆలయం లో స్వామి వారికి పలు రకాల పుష్పాలతో అలంకరణ చేసి అభిషేకాలు, అర్చనలు చేసి భక్తులకు దర్శనం బాగ్యం కల్పించారు. మేళ తాలాలతో ఆలయ అర్చకులు దీపారాధన చేశారు. దీపారాధన తిలకించడానికి చుట్టు పక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. స్వామి దర్శనం కల్పించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# కిషోర బాలికలకు అవగాహన సదస్సు.



దేవరకొండ,జూనల్గొండ జిల్లాలోని దేవరకొండ మండల కేంద్రంలో సందడి వాతావరణం నెలకొంది. ఐసీడీఎస్ (ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్‌మెంట్ సర్వీసెస్) మరియు ఐసీపీఎస్ (ఇంటిగ్రేటెడ్ చైల్డ్ ప్రొటెక్షన్ స్కీమ్) సంయుక్త ఆధ్వర్యంలో, మిషన్ వాత్సల్య పథకంపై కిశోర బాలికలకు అవగాహన సదస్సును ఘనంగా నిర్వహించారు. మంగళ వారం బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థినులతో, ఉపాధ్యా యులతో, అంగన్‌వాడీ కార్యకర్తలతో కిక్కిరిసిపోయింది.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా బాలల పరిరక్షణ విభాగం సిబ్బంది అంజలి, సూపర్వైజర్ రాధ మాట్లాడుతూ..."మిషన్ వాత్సల్య పథకం బాలల సంరక్షణకు, వారి సమగ్ర వికాసానికి అంకితం చేయబడిన ఒక విప్లవాత్మక కార్యక్రమం అన్నారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కళ్యాణి, టీచర్స్, అంగన్వాడీ టీచర్లు, పాఠశాల సిబ్బంది,కిషోర బాలికలు పాల్గొన్నారు.

# వరి విత్తనాలు ఎద పెట్టే పద్ధతుల ఎక్కువ దిగుబడి



పెన్ పహాడ్,జూన్ 24,మన సాక్షి:వరి విత్తనాలు ఎదపెట్టే పద్ధతుల ఎక్కువ దిగుబడి వస్తుందని పెన్ పహాడ్ వ్యవసాయ అధికారి బానోత్ అనిల్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాజిపురం గ్రామంలో లక్కపాక మహేష్ తనకు ఉన్న ఎకరం భూమిలో వడ్లను నేరుగా ఎదపెట్టే పద్ధతిలో సీడ్ కం ఫర్టిలైజర్ ద్వారా వేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏవో అనిల్ కుమార్ ,ఏ ఈ ఓ మురళి రైతులు దాసరి మట్టయ్య, ఊట్కూరి కేశవరెడ్డి, నాంపల్లి నాగయ్య, షేక్ ముస్తఫా, మట్టపల్లి సంతోష్, తండు జానకి రాములు పాల్గొనడం జరిగింది.ఈ పద్ధతిలో అనాజిపురం గ్రామంలో చెన్నూ రమణారెడ్డి 20 ఎకరాలు, దాసరి జానకి రాములు 8 ఎకరాలు వీరు నూతన పద్ధతులను అవలంబించడం జరిగింది. దీనివలన పెట్టుబడి ఖర్చు తగ్గుతుందని రైతులు చెప్తున్నారు

# అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

సూర్యాపేట జూన్ 24 మనసాక్షి తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ.నీల మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మ్యాథమెటిక్స్, స్టాటిస్టిక్స్, పొలిటికల్ సైన్స్ సబ్జెక్టులతో పాటు హెల్త్ సూపర్వైజర్, ఫిజికల్ డైరెక్టర్ పోస్టులలో ఖాళీలు ఉన్నట్లు తెలిపారు.అర్హులైన మహిళ అభ్యర్థులు ఈనెల 30లోగా దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. సంబంధిత సబ్జెక్టులలో పీజీలో 55శాతం మార్కులు, నెట్ లేదా సెట్, కనీసం మూడు సంవత్సరాల బోధన అనుభవం ఉండాలని తెలిపారు. వచ్చే నెల 2న ఉదయం 10 గంటల నుండి డెమోలు నిర్వహించనున్నట్లు చెప్పారు. మరిన్ని వివరాలకు సెల్ నెంబర్స్ 9398316225, 7995010681 లలో సంప్రదించవచ్చని తెలిపారు.

# రైతు భరోసా సంబరాలకు తరలివెళ్లిన రైతులు .



నల్లగొండ, జూన్ 24 ,మన సాక్షి

రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమంలో భాగంగా ప్రవేశ పెట్టిన "రైతు భరోసా" పథకం కింద కేవలం 9 రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా 9,000 కోట్ల రూపాయలను రైతుల ఖాతాలలో జమ చేసిన సందర్భాన్ని పురస్కరించుకొని మంగళవారం హైదరాబాద్ లో నిర్వహిస్తున్న "రైతు భరోసా సంబరాలలో" పాల్గొనేందుకు జిల్లా నుండి బయలుదేరి వెళుతున్న రైతుల వాహనాలకు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జెండా ఊపి ప్రారంభించారు.సుమారు 200 మంది రైతులు జిల్లా నుండి హైదరాబాదులో నిర్వహిస్తున్న "రైతు భరోసా" రైతు సదస్సుకు హాజరయ్యేందుకు తరలి వెళ్లారు .ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధనపు కలెక్టర్ జే .శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్,జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, జిల్లా ఉద్యాన శాఖ డిడి అనంతరెడ్డి ,వ్యవసాయ తదితరులు, హాజరయ్యారు

## వామపక్షల ఆధ్వర్యంలో ట్రంప్ దిష్టి బొమ్మ దగ్ధం




సూర్యాపేట,జూన్ 24,మన సాక్షి:

గత రెండు మూడు రోజులుగా ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ కు అండదండగా సాగిస్తున్న భయంకరమైన యుద్ధ దాడులను వామపక్ష పార్టీలు తీవ్రంగా ఖండిస్తున్నాయని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్, ఎం సిపిఐ (యూ) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు పేర్ల నాగయ్య అన్నారు. మంగళవారం వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఇరాన్ పై అమెరికా దాడులను నిరసిస్తూ సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వాణిజ్య భవన్ సెంటర్ సెంటర్ లో నిరసన వ్యక్తం చేస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు

మాట్లాడుతూఅమెరికా ఇజ్రాయిల్ యొక్క అనైతిక రెచ్చగొట్టే విధానం ద్వారా మొత్తం ఆసియా ఖండాన్ని యుద్ధ మంటల్లోకి నెట్టడమే కాకుండా ఈ యుద్ధోన్మాద చర్య ప్రపంచ శాంతికి కూడా విఘాతం కలిగిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, ములకలపల్లి రాములు, కోట గోపి, సిపిఐ నాయకులు సృజన, ఎల్లవుల రాములు, బూర వెంకటేశ్వర్లు, అనంతుల మల్లేశ్వరి, ధూళిపాళ్ల ధనుంజయ నాయుడు, సృజన, న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు గంట నాగయ్య, పోలేబోయిన కిరణ్, కొనుకుంట్ల సైదులు, బొడ్డు శంకర్, మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు గొడ్డలి నరసన్న పాల్గొన్నారు.

# నూతన బస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే



కంగ్టి, జూన్ 24, మన సాక్షి :-

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ఆర్టీసీ డిపో నుంచి సిర్గాపూర్, నల్లవాగు, నాగన్ పల్లి, గాజుల పాడ్, కంగ్టి వరకు నూతన బస్సును ఎమ్మెల్యే సంజీవరెడ్డి మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చుట్టుపక్కల గ్రామాల ప్రజలు బస్సులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం గాజుల పాడ్ గ్రామ ప్రజలు ఎంపి సురేష్ షెట్కార్, ఎమ్మెల్యే సంజీవరెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ మల్లేషయ్య, ఆడిసి సిబ్బంది పాండు ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాధవరావు పటేల్, ఎండి గౌస్, విట్టల్ మేస్త్రి, బీంరావ్, గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ నాయకులు యూవకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో వ్యవసాయం పండగ

అనంతగిరి,జూన్ 24,మన సాక్షి :

అనంతగిరి మండల కేంద్రాల్లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో రైతు విజయోత్సవ సంబరాలు కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, రైతులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చుండూరి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు డేగా కొండయ్య, అనంతగిరి మాజీ ఎంపిటిసి ఈదుల కృష్ణయ్య, గొండ్రియల మాజీ పిఎసిఎస్ చైర్మన్ బుర్ర నరసింహారెడ్డి, మండల కార్యదర్శి గద్దె రామారావు, పాలవరం గ్రామ శాఖ రామకోటయ్య గౌడ్, కానాపురం గ్రామ శాఖ కనకాల వీరయ్య, ఎస్టీ సెల్ అధ్యక్షులు రాజీవ్ నాయక్, కొత్త గోల్ తండా గ్రామ శాఖ బానోతు వేణు, కత్రం నాగేందర్ రెడ్డి, మందపల్లి వెంకటేశ్వర్లు, భూక్య నారాయణ, సుక్య నాయక్, వెంకటేశ్వర్లు, హరిబాబు మరియు వివిధ హెూదాలలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు

# విద్యార్థులే దొంగలుగా మారి మేకలు దొంగతనం..!

**- అరెస్టు చేసి రిమాండ్ పంపిన పోలీసులు**

**- రూ:2,20,000 నగదు స్వాధీనం...!**



కొండమల్లేపల్లి జూన్ 24 మనసాక్షి :

నల్లగొండ జిల్లా నాంపల్లి, కొండమల్లేపల్లి, గుర్రంపోడ్ పోలీస్ స్టేషన్ లో పరిధిలో గొర్రెల దొంగతనాలు చేయిస్తున్న నలుగురు దొంగలను అరెస్టు చేసిన కొండమల్లేపల్లి పోలీసులు...కొండమల్లేపల్లి ఇంచార్జ్ సిఐ దగ్గు రాజు, ఎస్సై ఆజ్మీర రమేష్ తెలిపిన వివరాల ప్రకారం.. యాచారం సోషల్ వెల్ఫేర్ కాలేజీలో ఇంటర్ చదువుతున్న నలుగురు విద్యార్థులు వీరు ఒకరికి ఒకరు గా పరిచయాలు ఏర్పడి దొంగతనాలు చేయడం మొదలుపెట్టారు అన్నారు. జూన్ 6వ తేదీ నాడు అర్ధరాత్రి 12:30 గంటల సమయంలో కొండమల్లేపల్లి మండలంలోని గుమ్మడవెల్లి గ్రామ శివారులో రోడ్డు పక్కన గల మేకల షెడ్డులో 10 మేకలు దొంగలు దొంగలించారని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు రావడంతో కొండమల్లేపల్లి ఎస్సై ఆజ్మీర రమేష్ కేసు నమోదు చేసి ఇంచార్జ్ సీఐ నాంపల్లి దగ్గు రాజు ఆధ్వర్యంలో.... పోలీసులు రెండు బృందాలుగా ఏర్పడి దొంగలను పట్టుకోనే క్రమంలో జూన్ 24 నాడు రాత్రి 10 గంటల సమయంలో కొండమల్లెపల్లి చౌరస్తాలో అనుమానాస్పదంగా కనిపించిన నలుగురు విద్యార్థులకు పోలీస్ స్టేషన్కు తీసుకువెళ్లి విచారించగా కొండమల్లేపల్లితో పాటు నాంపల్లిలో రెండు కేసులు, గుర్రంపోడ్ పరిధిలో ఒక కేసు మేకలను,గొర్రెలను దొంగతనం దొంగలించినట్లు ఒప్పుకున్నారు అన్నారు. దొంగలించిన మేకలను అమ్మడంతో వచ్చిన పైసలతో జల్సాలకు అలవాటు పడి ఈదొంగతనాలు చేస్తున్నట్లు తెలిపారు. కేసును చేదించిన వారిలో ఎస్సై కొండమల్లేపల్లి అజ్మీర రమేష్, క్రైమ్ సిబ్బంది వి. హేము నాయక్, జగన్, భాస్కర్, నవీన్ రెడ్డి లను ఇంచార్జ్ సీఐ కొండమల్లేపల్లి దగ్గు రాజు అభినందించడం జరిగింది. కేసును చేదించిన వారిలో ఎస్సై కొండమల్లేపల్లి ఆజ్మీర రమేష్, క్రైమ్ సిబ్బంది వి. హేము నాయక్, జగన్, భాస్కర్, నవీన్ రెడ్డి లను ఇంచార్జ్ సీఐ కొండమల్లేపల్లి దగ్గు రాజు అభినందించడం జరిగింది.

# రైతు భరోసా.. రైతుల కళ్లలో ఆనందం..



మిర్యాలగూడ, జూన్ 24, మన సాక్షి :

రైతు భరోసాతో రైతుల కళ్ళలో ఆనందం కలుగుతుందని కాంగ్రెస్ కిసాన్ నల్గొండ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి అన్నారు. సోమవారం ఆయన మిర్యాలగూడలోని రైతు వేదిక లో నిర్వహించిన రైతు భరోసా సంబరాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకొని రైతు భరోసానిధులు విడుదల చేసినట్లు ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసిందని పేర్కొన్నారు. ఆరు గ్యారెంటీలను అతి తక్కువ కాలంలోనే అమలు చేసి ఇచ్చిన వాగ్దానాలను చిత్తశుద్ధితో అమలు చేస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో ఎమ్మెల్యే భత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతవత్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకునూరి బసవయ్య గౌడ్, మాజీ సర్పంచ్ జంగిలి లింగయ్య యాదవ్, రైతులు జెట్టి వెంకటయ్య, పర్వతం ఎల్లయ్య, బిక్షపతి, కృష్ణ, కారంపూడి రవి, సైదా నాయక్, స్వామి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బదిలీ పై వెళుతున్న ఉపాధ్యాయురాలికి ఘన సన్మానం



రామసముద్రం,జూన్ 24,మనసాక్షి:

అన్నమయ్య జిల్లా హరిజనవాడ ప్రాథమిక పాఠశాలలో ఎంటిఎస్ ఉపాధ్యాయురాలుగా రెండేళ్లు బాధ్యతలు నిర్వహించి బదిలీ అయిన సందర్భంగా ఆ పాఠశాల ఉపాధ్యాయులు మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు హేమలత, ఆంజనేయులు రామసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిట్టిబాబు ఎస్టియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు కడియాల మురళి మండల అధ్యక్షుడు అయూబ్ ఖాన్ ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాధమ్మ మాట్లాడారు బదిలీ అయిన ఉపాధ్యాయురాలు హసీనా బేగం సేవలు మరువలేని వని చెప్పారు.పాఠశాల అభివృద్ధికి, పిల్లల చేయూతకు మేడం ఎంతో కృషి చేసినట్లు వారు కొనియాడారు. ఈ సందర్భంగా వారు ఎంటిఎస్ ఉపాధ్యాయురాలు హసీనా బేగంని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రామసముద్రం ఎస్టియు ప్రధాన కార్యదర్శి రమాదేవి ఆర్థిక కార్యదర్శి సురేష్ నాయకులు మనోహర,

జగన్నాథ్ రెడ్డి , కేశవ కుమార్ , నరసింహులు, ప్రకాష్ రెడ్డి, , శివ శంకర, వై నరసింహులు, వసంత, ఎమ్మార్సీ సిబ్బంది అన్వేష్, నాగరాజా , అనిత, సుధాకర్ ,శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

## కేతేపల్లి రైతు వేదిక లలో ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్

కేతేపల్లి జూన్ 24 మనసాక్షి

కేతేపల్లి మండలంలోని భీమారం,ఇప్పలగూడెం కేతేపల్లి రైతు వేదికల నందు సాయంత్రం నాలుగు గంటలకు, వీడియో కాన్ఫరెన్స్ ప్రత్యక్ష ప్రసారం ద్వారా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వానాకాలం 2025 రైతుభరోసా సంబంధించి 9 రోజులలో దాదాపు 9000 కోట్ల రూపాయలు పెట్టుబడి సాయంగా రైతుల ఖాతాలలో వేసిన సందర్భంగా ముఖ్యమంత్రి గారు రైతులను ఉద్దేశించి మాట్లాడుతు, ప్రస్తుత వానాకాలనికి సంబంధించి పెట్టుబడి సాయంగా అందించిన రైతుభరోసా నిధులు వ్యవసాయ పనులకు రైతులు వాడుకోవాలని అన్నారు . వరి తొ పాటుగా ఇతర వాణిజ్య పంటలను పండించాల ని, అంతేకాకుండా పంట మార్పిడి ద్వారా అధిక లాభాలు పొందాలని తెలిపారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి బి పురుషోత్తం మాట్లాడుతూ

కేతేపల్లి మండల పరిధిలో ఇప్పటివరకు రైతుభరోసా పథకంలో భాగంగా 13207 రైతులకు రూ.16.24 కోట్ల రూపాయలు వారి ఖాతాలలో జమ చేయటం జరిగిందని తెలిపారు.ఈకార్యక్రమంలో నకిరేకల్ మార్కెట్ కమిటి చైర్మన్ గుత్తా మంజుల మాధవ రెడ్డి, ఇంచార్జి తహసీల్దార్ సత్తార్ , ఎంపీడీఓ శ్రీనివాస రావు , వివిధ గ్రామాల ప్రజలు, మాజీ ప్రతినిధులు, రైతులు, ఏ ఈ ఓ లు బాలరాజు,ఉమేష్,నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం




వేములపల్లి జూన్ 24 మన సాక్షి

మంగళవారం వేములపల్లి మండల కేంద్రంలోనీ రైతువేదిక వద్ద వానాకాలం పంట సాగు కోసం రైతు భరోసా నగదు బదిలీ విజయవంతంగా పూర్తయిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం రైతు పండుగ పేరుతో సంబరాలు నిర్వహిస్తున్న సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు మాలి కాంత రెడ్డి అధ్యక్షతన రైతు భరోసా సంబరాలు చేయడం జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి బాణసంచాలు కాల్చారు.. ఈ కార్యక్రమంలో.

డిసిసి ఉపాధ్యక్షులు రావు ఎల్లారెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పుట్టల కృపయ్య, మాజీ సర్పంచ్ రేగట్ రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పిల్లల సందీప్, దేశ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వై వెంకట్ రెడ్డి, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు తంగెళ్ల సత్తిరెడ్డి, తెలపట్ల శ్రీనివాస్ రెడ్డి, గడ్డం శ్రీను, గ్రామ శాఖ పుట్టల పెద్ద వెంకన్న, ఎన్ఎస్ యు ఐ రాష్ట్ర నాయకుడు బొంగర్ల వినోద్, దైద గిరి, పగడాల వెంకన్న, మైనార్టీ మండల అధ్యక్షుడు ఎస్.కె హాజీ, మండల నాయకులు, గ్రామ నాయకులు, రైతులు , తదితరులు పాల్గొన్నారు

# మీనా కుమారి బయోపిక్‌లో కియారా అద్వానీ




బాలీవుడ్‌లో మళ్లీ బయోపిక్‌ల ట్రెండ్ జోరుగా కొనసాగుతున్నది. ఈ నేపథ్యంలో మరో బయోపిక్ తెరమీదకి రాబోతుంది. దివంగత నటి, 'ట్రాజెడీ క్వీన్' గా ప్రసిద్ధి చెందిన మీనా కుమారి జీవితం ఆధారంగా ఒక బయోపిక్ రాబోతున్నట్లు తెలుస్తుండగా.. ఈ చిత్రంలో కియారా అద్వాణీ మీనాకుమారి పాత్రలో నటించబోతున్నట్లు సమాచారం. అలనాటి 'ట్రాజెడీ క్వీన్' మీనా కుమారి గురించి సినీ ప్రియులకు ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. 'బైజుబావ్రా', 'పాకీజా' వంటి క్లాసిక్ చిత్రాలతో భారతీయ సినిమా చరిత్రలో తనకంటూ ఒక సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారు మీనా కుమారి. ఆమె జీవితంలో దాగి ఉన్న భావోద్వేగాలు, బాధలు, కీర్తి, ప్రేమ.. ఇలా అన్నీ వెండితెరపై మరోసారి ప్రతిభావంతంగా ఆవిష్కరిం చేందుకు బాలీవుడ్ సిద్ధమవుతోంది. ఈ భారీ బయోపిక్‌కు ప్రఖ్యాత ఫ్యాషన్ డిజైనర్ మనీష్ మల్హోత్రా స్వయంగా నిర్మించి, దర్శకత్వం వహించబోతున్నట్లు సమాచారం. ఫ్యాషన్ ప్రపంచంలో తనదైన ముద్ర వేసిన మనీష్, ఇప్పుడు సినిమా దర్శకత్వంలో అరంగేట్రం చేయనుండగా, ఆయన తొలి చిత్రమే 'మీనా కుమారి' బయోపిక్ కావడం విశేషం. తాజా సమాచారం ప్రకారం, ఈ ప్రతిష్టాత్మక బయోపిక్‌లో కియారా అద్వాణీనే కథానాయికగా ఎంపికైనట్లు ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. మీనా కుమారి పాత్రలో నటించేందుకు పలువురు హీరోయిన్‌లు ఆసక్తి చూపినప్పటికీ, ఆ పాత్రకు అవసరమైన భావోద్వేగం, విలువ, గంభీరత కియారా నుంచే రావచ్చని చిత్ర బృందం బలంగా నమ్ముతోందట. ప్రస్తుతం స్క్రిప్ట్ పనులు తుది దశలో ఉన్నాయని, దీనిపై అధికారిక ప్రకటన త్వరలో వెలువడనుందని కియారా సన్నిహిత వర్గాలు వెల్లడించాయి.

# ధనుష్ ..మీరెంత మంచి వారో






## ప్రశంసలతో పోస్ట్ చేసిన రష్మిక

కోలీవుడ్ స్టార్ ధనుష్, నాగార్జున, రష్మిక ప్రధాన పాత్రలో, శేఖర్ కమ్ముల దర్శకత్వంలో రూపొందించిన తాజా చిత్రం 'కుబేర' సినిమా జూన్ 20న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మొదటి షో నుంచే పాజిటివ్ టాక్‌ని సొంతం చేసుకున్న కుబేర.. మంచి వసూళ్లతో సత్తా చాటుతోంది. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో అదిరిపోయే కలెక్షన్లు రాబడుతోంది. ఈ మూవీ ద్వారా నాగ్ లో కొత్తకోణం కనిపించింది. ఇక ధనుష్ యాక్టింగ్ కి తెలుగు ప్రేక్షకులు అయితే ఫిదా అయ్యారు. ఇందులో సమీరా పాత్రలో నటించిన రష్మిక కూడా ప్రేక్షకులను మెప్పించింది. అయితే తాజాగా తన కోస్టార్ ధనుష్ గురించి ఒక ఎమోషనల్ పోస్ట్‌ను సోషల్ మీడియాలో పంచుకుంది రష్మిక. 'మీతో అంత పెద్ద సినిమా చేసినప్పటికీ మనిద్దరిది ఒక్క సెల్ఫీ మాత్రమే ఉంది. మీరు అద్భుతమైన వ్యక్తి, మనం మట్లాడుకున్న ప్రతిసారీ వేర్వేరు నగరాల్లో ఉన్నాం. ఇద్దరం వేర్వేరు పనులు చేసుకుంటూ మాట్లాడుకునేవాళ్లం. విశ్రాంతి ఎంత ముఖ్యమో చర్చించేవాళ్లం. కానీ, విశ్రాంతి మాత్రం తీసుకోలేదు. కుబేర నటనపరంగానే కాదు.. నిజ జీవితంలోనూ మీరు చేసే పనులు ఎంతోమందికి ఆదర్శం. చుట్టూ ఉన్న వారితో ఎంతో మర్యాదపూర్వకంగా నడుచుకుంటారు. ముఖ్యంగా మీరు సెట్‌ల్లో నాకోసం తెచ్చిన లడ్డులను ఎప్పటికీ గుర్తుంచుకుంటాను. నాకు తమిళ డైలాగుల్లో మీరు చేసిన సహాయం.. నేను ఏదైనా డైలాగ్ చెప్పినప్పుడు మీరు ప్రశంసించిన తీరు. ఇవన్నీ చిన్న చిన్న విషయాలు కావచ్చు. కానీ, జీవితమంతా గుర్తుంటాయి' అంటూ ధనుష్ దిగిన సెల్ఫీ ని షేర్ చేశారు రష్మిక. తాజాగా రష్మిక మాటలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# విజయ్‌లో లవ్‌లో త్రిష ...అంటూ పుకార్లు



ఓ స్టార్ హీరోతో హీరోయిన్ త్రిష రిలేషన్‌లో ఉన్నారంటూ కోలీవుడ్‌లో వార్తలొచ్చాయి. సదరు హీరోతో కలిసి దిగిన ఫోటోను సోషల్ మీడియాలో త్రిష పంచుకుంటూ బర్త్‌డే విషెస్ తెలియజేయడం, అదే ఫోటోను ఆమె తల్లి షేర్ చేస్తూ హార్ట్ ఎమోజీ జోడించడం అందుకు కారణం. ఆ రూమర్స్‌పై త్రిష పరోక్షంగా స్పందించారు. ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ప్రేమపై పోస్టు పెట్టారు. పూర్తిగా ప్రేమలో మునిగిపోతే, అది కొందరిని తికమక చేస్తుందని పేర్కొన్నారు. తాజాగా కోలీవుడ్ హీరోయిన్ త్రిష చేసిన ఓ పోస్ట్ సోషల్ మీడియాలో రచ్చకు కారణమైంది. జూన్ 22న విజయ్ బర్త్ డే సందర్భంగా హ్యాపీ బర్త్ డే బెస్టెస్ట్ అని హగ్ సింబల్ జత చేసి విజయ్ తో పక్క పక్కనే కూర్చున్న పిక్ షేర్ చేసింది త్రిష. అంతేనా ఈ ఫోటోకు త్రిష తల్లి సైతం లవ్ సింబల్స్ జోడించి ఇన్ స్టా స్టోరీ పెట్టింది. దాంతో త్రిష, విజయ్



మధ్య లవ్ అఫైర్ ఉందని నెటిజన్స్ వీరిని లవర్స్ గా కన్ఫామ్ చేసారు. ఈ ఇద్దరూ డేటింగ్ చేస్తున్నారని చాలా కాలం వార్తలు వినిపిస్తున్నాయి. కానీ ఈ ఇద్దరు ఎప్పుడు వాటిని ఖండించలేదు. విజయ్ అండ్ త్రిష లవ్ బర్డ్స్ అంటూ ఇప్పటి నుండే కాదు.. ఎప్పటి నుండో గాసిప్స్ వినిపిస్తూనే ఉన్నాయి. ఇద్దరూ కలిసి జర్నీ చేయడం, కీర్తి సురేష్ పెళ్లికి గోవా వెళ్లడం కూడా వీరిద్దరూ ప్రేమలో ఉన్నారని కన్ఫర్మ్ చేస్తున్నారు నెటిజన్లు. రీసెంట్లీ గుడ్ పీపుల్, గుడ్ టైమ్స్ అంటూ ఓ పోస్ట్ పెట్టింది త్రిష. బర్త్ డే రోజు విజయ్ కుక్క పిల్లని ఎత్తుకున్న ఫోటో షేర్ చేసింది. కుక్క పిల్లను ఈ ఏడాదే ఫిబ్రవరిలో త్రిష దత్తత తీసుకుంది. అంటే ఆ ఫోటో రీసెంట్ గా తీసుకుంది. ఇద్దరు కలిసి త్రిష ఇంట్లో పార్టీ చేసుకున్నారన్న టాక్ నడుస్తోంది. త్రిష, విజయ్ 2004లో గిల్లీ సినిమాలో తొలిసారి జతకట్టారు. 2006లో ఆదితో పాటు రీసెంట్లీ లియోలోను కలిసి నటించారు. తన 25 సంవత్సరాల కెరీర్లో ఇప్పటి వరకు స్పెషల్ సాంగ్ చేయని త్రిష గోట్‌లో విజయ్ కోసం నర్తించింది. దీంతో ఈ ఇద్దరి మధ్య సమ్‌థింగ్ సమ్‌థింగ్ అనే చర్చకు బలం చేకూరింది.

# హిందీలో మజ్దూర్‌గా వస్తున్న రజనీకాంత్




తలైవా రజనీకాంత్ ప్రస్తుతం లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో 'కూలీ' అనే చిత్రంలో నటిస్తున్న విషయం తెలిసిందే. సన్‌పిక్చర్స్ బ్యానర్‌పై కళానిధిమారన్ ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో నిర్మిస్తుండగా.. తలైవ కెరీర్‌లో ఇది 171వ సినిమా ఇది. సౌత్ ఇండియన్ మ్యూజిక్ సెన్సేషన్ అనిరుధ్ ఈ చిత్రానికి సంగీతం అందించనున్నారు. అగ్ర నటులు నాగార్జున, ఉపేంద్ర, సత్యరాజ్, చౌబిన్ సాహీర్, శృతి హాసన్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఆగష్టు 14న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి వరుస ప్రమోషన్స్ నిర్వహిస్తున్నారు మేకర్స్. ఇదిలావుంటే ఈ సినిమాకు సంబంధించి తాజాగా హిందీలో టైటిల్‌ను మార్చారు మేకర్స్. హిందీలో ఈ సినిమాను 'మజ్దూర్' అనే పేరుతో తీసుకురాబోతున్నట్లు సమాచారం. మజ్దూర్ అంటే హిందీలో కార్మికుడు అని అర్థం. అయితే కూలీ అనే టైటిల్ బాగానే ఉన్నప్పటికి పేరు మార్చడంపై చాలా మంది నెటిజన్లు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు గతంలో వచ్చిన అమితాబ్ బచ్చన్ కూలీ (1983), గోవిందా కూలీ నెం. 1 (1995), వరుణ్ ధావన్ కూలీ నెం. 1 (2020) వంటి చిత్రాల కాపీరైట్ సమస్యల వల్లే ఈ పేరు మార్పు జరిగిందని కొన్ని నివేదికలు చెబుతున్నాయి.

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana, and Published at H.no 28-891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana. "Editor: MALLE NAGI REDDY, RNI NO. TELTEL/2022/83470 Cell: 9666924232. gmail id: manasakshi.in@gmail.com